నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | సెప్టెంబర్ 03, 2023 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కాజీపేట

దక్షిణ మధ్య రైల్వే కాజీపేట జనరల్ ఇనిస్టిట్యూట్ నందు గత 15 సంవత్సరాలుగా ఇనిస్టిట్యూట్ బాయ్ గా విధులు నిర్వహిస్తున్న మొలుగూరి రమేష్ అనారోగ్య సమస్యతో శుక్రవారం రాత్రి మరణించగ ఇనిస్ట్యూట్ కమిటీ సభ్యులు రమేష్ మతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఇన్టిట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా రమేష్ ఇనిస్ట్యూట్ బాయ్ గా పనిచేయడం జరిగిందని, గత ఎనిమిది నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ మరణించడం బాధాకరమన్నారు. ఇనిస్ట్యూట్ కమిటీ పక్షాన బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, కమిటి సభ్యులు ప్రవీణ్, మాధవరావు, ఇనిస్టిట్యూట్ బాయ్స్ అమర్ నాథ్, సమధ్ పాషా, అనిల్, నాగరాజు, పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004 నుండి 2009 వరకు ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, బీసీ కార్పొరేషన్ ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్,మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల మంజూరు, సూక్ష్మ సేద్యం ద్వారా 90% సబ్సిడీతో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పథకాలు ప్రవేశపెట్టారని, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు రూపురెడ్డి సాయిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవి రెడ్డి, మండల అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సమ్మెట రాజు,బీసీ సెల్ మండల అధ్యక్షులు రావుల రవికుమార్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు,ఎండి రహీం పాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకరసాంబయ్య , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, ఐగ్యాదరి భాస్కర్, కొత్తూరు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమి లేదు

ఏఐసీసీ రవీంద్ర ఉత్తమ్ దళ్వి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త, వారి జెండా అజెండా కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. యువతకు ఉపాధి కల్పించడంలో, మహిళలపై జరుగుతున్నా అత్యాచారాలను అరికట్టడంలో బిజెపి ప్రభుత్వం విఫలం, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని అందిన కాడికి దోచుకుంటుంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఏఐసిసి అబ్జర్వర్ రవీంద్ర ఉత్తమ్ దళ్వి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విస్తత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసిసి అబ్జర్వర్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ దళ్వి హాజరైనారు. ముందుగా జన హృదయనేత సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత ఉమ్మడి ఆంద్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన సేవలనుకొనియాడారు.హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 4 వ తేది నుండి చేపట్టనున్న హన్మకొండ సంకల్ప యాత్ర పోస్టర్ ను ఏఐసిసి అబ్జర్వర్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ దళ్వి ప్రారంభించారు.అనంతరం ఏఐసిసి అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ దళ్వి మాట్లాడుతూ.బిజెపి. బిఆర్ఎస్ పార్టీలు లోపాయి కారి ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతూ ఉద్యమాలు చేస్తున్నట్టు నటిస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారు.కేసిఆర్ దొర గడీల పాలనా కొనసాగిస్తున్నాడు. రానున్న ఎన్నికల్లో బిజెపీ, బిఆర్ఎస్ పార్టీలను గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త, వారి జెండా అజెండా కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. .ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి, మాజీ ఎం.ఎల్.సి. కొండా మురళి, మాజీ ఎం.పి. సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పార్లమెంట్ నియోజకవర సమన్వయ కర్త డాక్టర్ రియాజ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు దొమ్మాటి సాంబయ్య, కూచన రవళి, టిపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈవి. శ్రీనివాస్ రావు, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకష్ణ, అలువాల కార్తిక్, పల్లె రాహుల్ రెడ్డి, డివిజన్ అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి



నవతెలంగాణ-కెయు క్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్ జెఏసి చైర్మన్ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ శనివారం కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం సమావేశము కాకతీయ యూనివర్సిటీలోని కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సమావేశంలో డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 4వ తేదీ నుంచి జరగబోయే సమ్మెకు అందరూ మద్దతు ఇచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం తక్షణమే స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు, ఈకార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ కో చైర్మన్ జరుపుల చందులాల్, కో కన్వీనర్ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ కల్పన, లక్ష్మి, రమేష్, రాజేష్ రెడ్డి, వందన, రాజన్ బాబు, సౌజన్య, భాగ్యలక్ష్మి, రుమేనా అబిదిన్, సుస్మిత, యశ్వంధర్, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

శనివారం రోజున హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం.కృష్ణ మూర్తి నిర్వహించిన ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రధాన న్యాయమూర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తేదీ:09.09.2023 శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ను హనుమకొండ జిల్లా కోర్టులో మరియు పర్కాల మండల కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు కనుక కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ మరియు కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్సూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు మరియు ప్రీ- లిటిగేషన్ కేసులు మరియు ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు.జాతీయలోక్ అదాలత్లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో,ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదుల తోనూ, బ్యాంకు చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం అని తెలిపారు. ఇప్పటివరకు మన హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్లో గుర్తించబడిన కేసులలో మొత్తం 519 పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధముగా ఉన్నామని తెలియజేశారు. వీటిలో ఇప్పటివరకు 519 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను 2నుండి 9 రోజు సాయంత్రం 5.00గంటల లోపు ఏ రోజైనా రాజీ కుదుర్చుకునేలా ప్రీ-లోక్ అదాలత్ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్, ప్రీ-లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా తెలియజేశారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: చీఫ్ విప్ దాస్యం

గడపగడపకు అందుతున్న సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు గడపగడపకు అందుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్భాస్కర్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47, 63 డివిజన్లలో పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రూ.కోటి నిధులతో పలు అభివద్ధి కార్యక్రమాలను, ప్రారంభ, శంకుస్థాపన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దాస్యం వినయ్భాస్కర్ హాజరై 47వ డివిజన్ రాంనగర్ కడిపికొండ రోడ్డులో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను, 63వ డివిజన్ కాజీపేట అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్కి శంకుస్థాపన చేశారు. 63వ డివిజన్ బృందావన్ కాలనీలో సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసి, అనంతరం బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ఆలోచన చేసినా, కార్యక్రమం తీసుకొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మెజారిటీ రైతాంగం, సకలజనుల కోరకు అనేక రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చిన విషయం అందరికీ తెలుసని, ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఎంతో అనుభవం, ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకులకు సాధ్యమవుతుందన్నారు.



గతంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ , దేశంలో అనేక ప్రభుత్వాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందుకు రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు కష్టాలు నష్టాలు ఎదుర్కొన్నారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు కేసీఆర్ ప్రణాళిక బద్ధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కషి చేస్తున్నారని, రాష్ట్రం సిద్ధించి తక్కువ సమయం అయినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అభివద్ధి చేయడంలో సాధించిన ఘనత గొప్పదన్నారు. కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, జిల్లా గ్రంథాల చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, 47 డివిజన్ కార్పొరేటర్ శంకు నర్సింగ్ రావు, డివిజన్ అధ్యక్షులు బెదరకోట రంజిత్ కుమార్, దువ్వ కనకరాజు, నాయకులు నార్లగిరి రమేష్, మిట్టపల్లి రవీందర్, ఆర్టీఏ మెంబర్ కాటపురం రాజు, నాయకులు ఎండి సోనీ, బరిగెల వినయ్, షేక్ మహమూద్, నయీమ్ జుబేర్, నాగవల్లి శ్రీధర్, ప్రవీణ్ కుమార్శర్మ బండి రామచందర్, పడిదెల శేఖర్, నిషాని వెంకట్, మంద శ్రీనివాస్, ఎంద రఘు, హుస్సేన్, పర్వీన్, బొల్లె కుమార్, నల్ల వెంకటస్వామి, చిట్యాల మహేష్, జన్ను ప్రవీణ్, పిట్టల కళ్యాణ్ స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

వీవోఏలకు అత్యధిక గౌరవ వేతనాన్ని అందిస్తున్న ఏకైక సీఎం కేసీఆరే: ఎమ్మెల్యే ఆరూరి



వీవోఏ ల కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-వర్ధన్నపేట

గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల ఆర్థిక అంశాలను నమోదు చేస్తూ సంఘాలలోని మహిళలను సంఘటితం చేస్తూ సమన్వయకర్తలగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వివోఏల సేవలను గుర్తించి అత్యధిక గౌరవ వేతనాన్ని అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాత్రమేనని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. వివోఏ ల గౌరవ వేతనాన్ని పెంచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వివోఏలు సంతోషం వ్యక్తం చేస్తూ వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన వివోఏల కృతజ్ఞత సభకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వివోఏలు సీఎం కేసీఆర్, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి ఎమ్మెల్యే అరూరి రమేష్ ని శాలువా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వివోఏలు మహిళా సంఘాల ద్వారా కేవలం మహిళలకే కాకుండా నిరుపేద కుటుంబాలకు అనేక రకాల సేవలు అందిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వివోఏలకు 500 లోపు నామమాత్రపు గౌరవ వేతనం ఉండేదని, స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వివోఏల సేవలను గుర్తించి తొలిసారిగా ప్రభుత్వం ద్వారా వివోఏలకు నెలకు రూ.3వేల రూపాయలు తదుపరి మరో రూ.900 పెంచి 3900 మరియు గ్రామ సంఘాల ద్వారా రూ. 2000 మొత్తం 6000 వరకు గౌరవేతనం ఇప్పించడం జరుగుతున్నదని తెలిపారు. తెలంగాణ ఏర్పడక ముందు మన రాష్ట్రంలో కేవలం రూ.6000 కోట్లు మాత్రమే మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఏటా రూ.20 వేల కోట్ల బ్యాంకు రుణాలు, స్త్రీనిధీ బ్యాంకు ద్వారా రూ.6000 కోట్లు ఇస్తున్నట్లు వెల్లడించారు. వివోఏ ల అభ్యర్థన మేరకు వివోఏలకు ప్రభుత్వం ద్వారా రూ.5000 మరియు సంఘాల నుండి 3000 మొత్తం 8 వేల గౌరవ వేతనం పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. భవిష్యత్తులో వివోఏలకు మరిన్ని సదుపాయాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, వివోఏలకు రాష్ట్రవ్యాప్తంగా యూనిఫామ్ కూడా అందించాలనే నిర్ణయం వివోఏలను ప్రత్యేకంగా గుర్తించుటానికే నిని తెలిపారు. రానున్న రోజుల్లో వివోఏలకు బీమా సౌకర్యం ఇతర సదుపాయాలు కల్పించుట జరుగుతుందని వివరించారు. వివోఏల కష్టసుఖాల్లో మీ ఎమ్మెల్యేగా, మీ ఆప్తుడిగా ఎప్పుడు మీ వెంట ఉంటా మీ అందరి సహకారంతో రానున్న రోజుల్లో అందరం కలిసి వర్ధన్నపేట మహిళా సంఘాలను రాష్ట్రంలోనే నెంబర్ వన్ చేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలితా యాదవ్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, వివోఏలు, మహిళలు పాల్గొ న్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ లోకి చేరికలు: ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-ఆత్మకూరు

కోట్లాది రూపాయల నిధులు తెచ్చి పరకాల నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తుంటే అభివృద్ధిని చూసిన ఇతర పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్ లో చేరుతున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం హన్మకొండలోని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ పలువురు బీఆర్ఎస్లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పరిపాలన, సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసే ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారికి 24 గంటలు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అందించి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని భరోసానిచ్చారు. పార్టీలో చేరిన వారిలో సంగె మహేందర్, తనుగులు రఘు, బయ్య జగన్, ఆడప సాయికుమార్, జన్ను అనిల్, బయ్య రాజకుమార్, గుండెబోయిన సంజయ్, సన్నీ తొ పాటు పలువురు ఉన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్కతాళ్ళ రవీందర్, వంగాల భగవాన్ రెడ్డి, జిన్నా రామకృష్ణారెడ్డి, జిల్లా నాయకులు కక్కెర్ల



రాజు, మార్క రజినీకర్, వైస్ ఎంపిపి రేవూరి సుధాకర్రెడ్డి, పాపని రవీందర్, కాంతాల కేశవరెడ్డి, అంబటి రాజస్వామి, పూజారి రాము ఎండి అంకూస్, ఆనందం, భాషబోయిన సాగర్, పైడి, ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రవీణ్ రెడ్డి,పెరుమాండ్ల భిక్షపతి, సదానందం, కరివేద మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఆఫీసులో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ



వృథాగా పోతున్న తాగునీరు పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-హసన్పర్తి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో తాగునీటి వృథా అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం అధికారుల నిర్లక్ష్యంతో అబాసుపాలు అవుతోందన్న అభిప్రాయాలు సర్వత్రా వినిపిస్తున్నాయి. వినేవాడుంటే చెప్పేవాడికి లోకువ అన్నట్లుగా ఉంది అధికారుల పనితీరని పలువురు విమర్శిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తోంటే అధికారులు మాత్రం ఆ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. 15 పంచాయతీ గ్రామాలకు కేంద్రంగా పరిపాలన కొనసాగిస్తున్న ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గత కొంతకాలంగా మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో తాగునీటి లక్ష్యానికి తూట్లు పొడుస్తుంటే ఆ సమస్యను పరిష్కరించకుండా ఇంటింటికి స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామన్న మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలోనే మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో తాగునీటి వృథా అవుతున్నా పట్టించుకోని అధికారులు ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో మిషన్ భగీరథ పైపులైన్ పరిస్థితి ప్రశ్నార్థకంగా మిగిలింది. గత కొంతకాలంగా ఈ పైపులైన్ ద్వారా తాగునీరు ఏరులై పారుతుంటే పట్టించుకొని అధికారుల తీరును మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తాగునీటి పథకాన్ని సక్రమంగా ప్రజలకు అందేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సేఫ్టీ మోకులు తక్షణమే అందించాలి

నవతెలంగాణ-కాజీపేట

గీతా కార్మికుల ప్రాణలంటే అధికార పార్టీకి లెక్కలేదని, వృత్తిలో ప్రాణాలు కోల్పోకుండా సేఫ్టీ మోకులు అందించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఫాతిమా నగర్లో జరిగిన గీతా కార్మిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది మొత్తం 600 మంది వరకు గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారిపడుతుండగా, దాదాపు 200 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, మిగతావారికి శాశ్వత అంగవైకల్యం సంభవించి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. గీతా కార్మికుల కుటుంబాలలో ఇన్ని పరిణామాలు సంభవిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునీకత లేక ప్రాణాలు గాలిలో కలిసిపోతుంటే నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించడం లేదని ఆందోళన చెందారు. గీత వృత్తిలో ప్రాణహాని లేకుండా కేవలం పదివేల రూపాయలతో తయారవుతున్న సేఫ్టీ మోకును గీతా కార్మికులకు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందంటే, గీతా కార్మికుల ప్రాణాల పై, గౌడ కులాల పట్ల అధికార పార్టీకి ఉన్న చిత్తశుద్ది అర్థమవుతుందని విమర్శించారు. ఓట్ల వేటలో ఇంటింటికి వెతుక్కుంటూ వెళ్తున్న నాయకులకు తాటిపై నుంచి గాయపడిన గీతా కార్మికులను, మరణించిన కుటుంబాలను ఒక్క నాయకుడు పరామర్శించకపోవడం గీతాకార్మిక లోకాన్ని, గౌడజాతిని విస్మయానికి గురిచేస్తుందన్నారు. ఓట్ల కోసం, రాజకీయాల కోసం వచ్చే అధికార పార్టీ నాయకులను గీతా కార్మికుల కోసం ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలన్నారు. తక్షణమే గీతా కార్మికులందరికీ సేఫ్టీ మోకులందించి ఎటువంటి ప్రాణ నష్టం కలవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాబోయే ఎ న్నికల్లో గీతా కార్మిక, గౌడ కులాల బలాన్ని నిరూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబయ్య గౌడ్, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

ఉమ్మడి రాష్ట్రంలో మాజీ సీఎం వైఎస్ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-హసన్పర్తి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సీఎం వైఎస్.రాజశేకర్రెడ్డి సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్రెడ్డి వర్ధంతి వేడుకలను డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయేతర నాయకుల దోపిడి రోజురోజు పెరిగి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.తెలంగాణ ఇచ్చిన అధినేత్రి సోనియాగాంధీ కలలు కన్న స్వరాజ్యం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి, హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, మాజీ జడ్పీటీసీ వింజమూరి వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ బల్సుకూరి శ్రీనివాస్, ఎర్రగడ్డ గుట్ట దేవస్థానం మాజీ చైర్మన్ జన్ను రవీందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దూడల ప్రకాష్, 66 డివిజన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి వెంకటస్వామి, జన్ను రమేష్, 66 డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల మధు, యూత్ నాయకులు బిగుల్ల సురేష్, చెంగెల్లి లక్ష్మణచారి, పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-హసన్పర్తి



తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఇండియన్ ఫార్మసి గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గుండమీది కోటేశ్వర్రావు వెల్లడించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఐఏఎస్ అధికారి దాసరి హరిచందన వ్యవహరించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర అవతరణ తర్వాత మొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఆరుగురు సభ్యుల ఎన్నిక కోసం నోటిఫికేషన్ విడుదల అయ్యిందని ఆయన వెల్లడించారు. ఈ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్లో రిజిస్టర్ చేసుకొని ఉన్న డిగ్రీ లేదా డిప్లొమా ఫార్మసిస్ట్ కూడా పోటీ చేయడానికి అర్హుడని తెలిపారు. ఫార్మసీ కౌన్సిల్లో మార్పు కోసం ఫార్మసీ ప్రొఫెషన్ అభివృద్ధికై తోడ్పడే ప్రతి ఫార్మసిస్టు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని వెల్లడించారు. సెప్టెంబర్ 4వ తేదీ నుంచి 12వ తేదీ వరకు నామినేషన్ ఫారాల జారీ, 6 నుంచి 14 వరకు నామినేషన్ ఫారాల స్వీకరణ, 15వ తేదీన నామినేషన్ ఫారాల ఉపసంహరణ, 16వ తేదీన అభ్యర్థుల ప్రకటన, 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు బ్యాలెట్ పేపర్ల బట్వాడా, నవంబర్ 9వ తేదీన బ్యాలెట్ స్వీకరణ, నవంబర్ 10వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. ఇతర వివరాలకు 8121296397 నెంబర్లో సంప్రదించాలని కోటేశ్వర్రావు తెలిపారు.

సెప్టెంబర్ 6న హసన్పర్తి టీఎస్ఆర్జేసీ ఇంటర్ ప్రవేశపరీక్ష

నవతెలంగాణ-హసన్పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల కళాశాల హసన్పర్తిలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం సెప్టెంబర్ 6వ తేదీన ఉదయం 10 గంటలకు టీఎస్ఆర్జేసీ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇందుమతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సంబంధిత నోటిఫికేషన్ను విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల కళాశాల ఎర్రగట్టుగుట్ట హసన్పర్తిలో ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ, ఎంఈసీ గ్రూపులలో ప్రవేశాల కోసం 2023 వార్షిక సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 70 జీపీఏ కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు సెప్టెంబర్ 6వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించతలపెట్టిన ప్రవేశ పరీక్షకు హాజరుకావాలన్నారు. అన్ని ప్రశ్నలు పదవ తరగతి పాఠ్యాంశం నుంచి అబ్జెక్టీవ్ ప్రశ్నలుంటాయని తెలిపారు. బైపీసీ ప్రవేశం కోసం పదవ తరగతి భౌతిక, రసాయన, జీవ శాస్త్రంల నుంచి ఎంఈసీ గ్రూపుకు పదవ తరగతి సాంఘీక శాస్త్రం నుంచి అబ్జెక్టివ్ ప్రశ్నలుంటాయని తెలిపారు. బైపీసీలో బీసీ-ఏ కేటగిరిలో రెండు, బీసీ-బీ కేటగిరిలో ఐదు, బీసీ-సీ కేటగిరిలో ఒకటి, బీసీ-డి కేటగిరిలో రెండు, బీసీ-ఇ కేటగిరిలో ఒకటి, ఎస్సీ కేటగిరిలో నాలుగు, ఎస్టీ కేటగిరిలో ఐదు, ఈడబ్ల్యుఎస్ కేటగిరిలో ఐదు మొత్తం 25 సీట్లు, అలాగే బైపీసీలో బీసీ-ఇ కేటగిరిలో ఒకటి, ఎస్సీ కేటగిరిలో మూడు, ఈడబ్ల్యుఎస్ కేటగిరిలో ఒకటి మొత్తం 5 సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ ఇందుమతి వెల్లడించారు. ఇతర వివరాలకు 9866559727 నెంబర్ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కందుకూరి సంజీవ్

నవతెలంగాణ-హసన్పర్తి

వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యమని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కందుకూరి సంజీవ్ అన్నారు. మండల కేంద్రంలోని హసన్పర్తి పెద్ద చెరువు కట్టపై హసన్పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కందుకూరి సంజీవ్ హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పెరుగుతున్న యాంత్రిక జీవనంతో మానవుడు శారీరక శ్రమకు దూరమవుతున్నారని దీంతో అనేక అనారోగ్య సమస్యలతో బాదపడుతున్నారని అన్నారు. ఆరోగ్య సమస్యల నుంచి మానవుడు తనను తాను కాపాడుకోవాలంటే ప్రతి దినం ఒక గంట సేపు నడక తప్పని సరి అన్నారు. నడకను మించిన వ్యాయామం లేదని నడకతోనే శరీరంలోని రక్తప్రసరణ వ్యవస్థ సమన్వయమవుతుందన్నారు. అనంతరం హసన్పర్తి వాకర్స్ సభ్యులు వార్షిక సభ్యత్వ రుసుము రూ.100 చెల్లించి సభ్యులుగా చేరారు. ఈ కార్యక్రమంలో వాకర్ ప్రధాన కార్యదర్శి అరెల్లి వెంకటస్వామి, కోశాధికారి కోడెల మురళి, వాకర్లు ఎడ్ల సుధాకర్, రెబెల్లి ప్రకాష్, బరుపటి జగదీశ్వర్, అచ్చ సుదర్శన్, ఆకుతోట చంద్రమౌళి, పర్నా సతీష్, దివిటీ వేణు, వేల్పుల సంపత్, రాజు, దాడి సదానందం, అట్ల కర్నాకర్, వేల్పుల పెద్ద రమేష్, అచ్చ నేతాజీ, వేల్పుల పెద్దులు తదితరులున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
2
ఆదివారం | సెప్టెంబర్ 03, 2023 | www.navatelangana.com

శివాంజనేయ దేవాలయంలో అగ్ని ప్రమాదం.

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనీ ఉర్సు బొడ్రాయి శ్రీ శివాంజనేయ స్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భక్తులు వెలిగించిన దీపాలతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో అగ్ని ప్రమాదం సంభవించింది . ఈ ప్రమాదంలో విద్యుత్ మీట రు, రేకుల షెడ్డు పూర్తిగా దగ్ధమ య్యాయి . అగ్ని కీలలను గమనించిన స్థానికులు, భక్తులు అప్రమత్తమై మంటలను ఆపడంతో తీవ్ర ప్రమాదం తప్పి నట్టయి ంది. ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించడం మట్టెవాడ ఫైర్ స్టేషను సిబ్బంది వచ్చేసి పూర్తి స్థాయిలో మంటలు అదుపులోకి తెచ్చారు. విషయం తెలుసుకున్న 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. దేవాలయం ప్రహరీ గోడ పూర్తిగా దెబ్బ తినగ కొత్త గా గోడ నిర్మాణం పనులు చేయిస్తాన్నారు. పమాదంలో సుమారు రూ.50 వేలకు పైగా నష్టం వాటిల్లిందని పూజారి వెలిదే అనంత మూర్తి శర్మ వేలిదే సునీల్ శర్మ లు తెలియచేశారు.

ఏనుగల్ లో సుందరీకరణ పనులు చేపట్టాలి

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని ఏనుగల్ లో సుందరీకరణ పనులు చేపట్టాలి అని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ తన స్వగ్రామం ఏనుగల్ కు శనివారం వచ్చారు. ఈ సందర్భంగా గ్రామాభివద్ధి గురించి, గ్రీన్ ఫీల్డ్ హైవే, పెద్ద చెరువుకు ఎస్సారెస్పీ కెనాల్ నుండి ఫీడర్ ఛానల్ గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్వగ్రామానికి అభివద్ధి కోసం 10 కోట్ల రూపాయలు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయించారు.ఇందులో మూడున్నర కోట్ల రూపాయలను చెరువు కట్టకు ఉపయోగించుకోవాలని, చెరువులు సుందరి కారణంగా తీర్చిదిద్దాలని తెలిపారు. గ్రామంలో ఇంకేమైనా సమస్యలు ఉన్నా తమ దష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దమిశెట్టి సంధ్యారాణి నరసింగం, ఎంపిటిసి కోలమల్లయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు మాసాని వెంకట్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలి

ఈఆర్ ఓ,జీ డబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

నవతెలంగాణ-వరంగల్



తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈ ఆర్ ఓ జీ డబ్ల్యు ఎం సి కమిషనర్ షేక్ రిజ్వానా అన్నారు.ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజక వర్గం పొచ మ్మ మైదానం లోని ఎస్ ఆర్ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్ర నెంబర్లు 33,34 ,35, ఇస్లామీయ స్కూల్.72,73 లర్నర్స్ ల్యాండ్ పాఠశాల 70,71 పోలింగ్ కేంద్రాలను 106 వరంగల్ తూర్పు ఈ ఆర్ ఓ,జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న విడుదల చేసిన ఓటరు ముసాయిదా జాబి తాతో శని, ఆది వారం ప్రతి వార్డ్ లోను పోలింగ్ స్టేషన్ వద్ద బిఎల్వోలు సిద్ధంగా ఉంటారని అన్నా రు. ఓటర్ లిస్టులో తమ పేర్లను చెక్ చేసుకోవాల ని తమ పేర్లు లేకపోతే కొత్త ఓటర్లు నమోదు కోసం బీఎల్ఓ కి అక్కడే ఫారం-6 నింపి దర ఖాస్తు అందజేయాలని అన్నారు.మార్పులు చేర్పులు ఉంటే ఫామ్ 8 తీసుకుని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరణించిన వారి పేర్ల ను తొలగించడానిక, ఫామ్ 7 ఉపయోగించా లని అన్నారు.ఓటర్ గుర్తింపు కార్డు పోస్టల్ డిపా ర్ట్మెంట్ ద్వారా హెూమ్ డెలివరీ అవుతుందనితెలిపారు. ఏఈఆర్వోలు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు, అందుబా టులో ఉంటారని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో యువత లో చైతన్యం నింపేందుకు భారత ఎన్నికల సంఘం అనేక ప్రత్యేకకార్యక్రమా లు చేపడుతుందని అన్నారు.ఇ సి ఐ, ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని, ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ లో లేదా VOTERS. ECI. GOV. IN వెబ్ సైట్ లో కొత్త ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.భారత ప్రభుత్వం ఎన్నికల సంఘం నేడు, ఆదివారం నాడు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిదని, వీటిని సద్వినియోగం చేసుకోని అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ వో ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు..

మిషన్ ఇంద్రధనస్సుపై శిక్షణ తరగతులు

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రపంచ ఆరోగ్య సంస్థ వరంగల్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యా లయం, హనుమకొండ కాన్ఫ రెన్స్ హాల్లో వైద్యాధికారులు సూపర్వై జర్లకు మీజిల్స్ రూబెల్లా, 15 సంవత్స రాల లోపు పిల్లల్లో అకస్మాత్తుగా ఏదైనా శరీర భాగం బలహీనత, వ్యాధినిరోధక టీకాల అనంతరం రుగ్మతలపై, మిషన్ ఇంద్ర ధనుష్ పై వర్క్ షాప్ నిర్వహించరూ . డబ్ల్యూహెచ్వో సర్వే లెన్స్ అధికారి డాక్టర్ ప్రశాంత్.వజంతరి ,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా జీ. గీతా లక్ష్మి డిప్యూ టీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎండి యాకుబ్ పాషా వివిధ అంశాలపై ను శిక్షణ అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంత్, జి వజంతరి మాట్లాడుతూ ఇండియా నుండి 2023 వరకు మీజిల్స్ రూబెల్లా నిర్మూలించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తమ పరిధిలోని పిల్లలలో దద్దుర్లతో కూడిన జ్వరం ఉన్నట్లయితే తప్పనిసరిగా శాంపిల్స్ తీసి పంపించాలన్నారు. శాంపిల్స్ తీసే విధానం, జాగ్రత్తలు వివరించారు. అలాగే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన తర్వాత వారిని ఫాలోఅప్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే గుర్తించి వైద్యాధికారికి తెలియజేయాలన్నారు. డిఐఓ డాక్టర్. గీతాలక్ష్మీ మాట్లాడుతూ మిషన్ ఇంద్ర ధనుష్ లో భాగంగా ఈ నెలలో 11 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు పాక్షికంగా వేయించుకున్న, అలాగే కొన్ని టీకాలు వేయని పిల్లలను గుర్తించి టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ డాక్టర్ వాణిశ్రీ, డెమో వి. అశోక్ రెడ్డి, యువిన్ నుండి డి సి సి ఎం శిరీష, రాజేందర్, హెచ్ఈవో . రమేష్, సిరాజు లు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు గూడు కల్పించడమే గృహలక్ష్మి పథకం ఉద్దేశ్యం

నవతెలంగాణ-చెన్నారావుపేట



రాష్ట్రంలో నిరు పేదలకు గూడు కల్పించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని బీ ఆర్ ఎస్ కన్వీనర్ కంది కష్ణ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని గృహలక్ష్మి పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు నూతన గృహ నిర్మాణ పనులను కంది కష్ణారెడ్డి, యువ నాయకులు కష్ణ చైతన్య రెడ్డి, ఆధ్వర్యంలో నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా ఇల్లు కట్టుకునే వారికి 3 లక్షల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు.గూడు లేని నిరుపేదలందరికి దశలవారీగా ఈ పథకంలో ఎంపిక చేస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు.ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు పునాది(బేస్ మెంట్)దశలో లక్ష రూపాయలు,గోడలు కట్టిన తర్వాత లక్ష రూపాయలు,స్లాబ్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఎమ్మెల్యే ఆదేశాలతో పార్టీలకతీతంగా పూర్తి పారదర్శకంగా ఈ పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తామని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల సాంబయ్య, మాజీ ఎంపిటిసి మాదాసి కుమార్ స్వామి, మూడు రమేష్,గుగులోతు రాజు,బండి చంద్రమౌళి,రుద్రమాచారీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నరేందర్‌ను కలిసిన ఆర్ఎంపి, పిఎంపీలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే నరేందర్ కు మరోసారి అవకాశం కల్పించడం పట్ల వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మెరకు వారు శనివారం ఎమ్మెల్యే నరేందర్ ను తన క్యాంపు కార్యా లయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాటా డుతూ రాబోయే ఎన్నికల్లో ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యులందరం కలిసి నన్నపునేని నరేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల సంఘం ప్రతినిధులు మామిడి ఈశ్వరయ్య, బుద్దే లక్ష్మీనారాయణ, బండి రమేష్, కోట యాదగిరి, కరు రాజేందర్ పాల్గొన్నారు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివోఏలకు అందజేస్తున్న గౌరవ వేతనాలు పెంచడంపై హర్షిస్తూ శనివారం మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయం ముందు సీఎం కేసీఆర్, గండ్ర దంపతుల ఫ్లెక్సీ లకు వీఓఏ లు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షురాలు బడుగు విజయ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వీఓఏ లకు 3900 ఉన్న గౌరవ వేతనాన్ని 1100 పెంచి 5 వేలకు అమలు చేశారని, వేయి రూపాయల అలవెన్స్ పెంచడాన్ని హర్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ బాసాని చంద్ర ప్రకాష్, ఉప సర్పంచ్ సుమన్, వీఓఏల మండల ప్రధాన కార్యదర్శి దూదిపాల లావణ్య, కోశాధికారి కొండా సరిత, సుధాకర్, ప్రభాకర్, రాజు7 పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేయడానికి వచ్చిన జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిని వివోఏలు శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు.

ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యార్థినులను పరామర్శించిన కలెక్టర్

జ్వరంతో తీవ్ర అస్వస్థకు గురై

ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలు.

రంగసాయిపేట టిఎస్ఆర్డిఎస్ హాస్టల్ స్వయంగా తనిఖీలు.

నవతెలంగాణ-మట్టెవాడ



జిల్లాలోని రంగసాయిపేట ప్రభుత్వ డిగ్రీ కాలెజీ చెందిన సాంఘిక సంక్షేమ మహిళ హాస్టల్ విద్యార్థినిలు సీజనల్ వ్యాధుల కారణంగా ఒకేసారి 26 మంది తీవ్ర జ్వరంతో అస్వస్థకు గురై ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య శనివారం వరంగల్ ఎంజీఎం నీ సందర్శించి విద్యార్థినిలు చికిత్స పొందే వార్డులోకి వెళ్లి లకు గురి అయిన విద్యార్థినులతో మాట్లాడి పరామర్శించారు. విద్యార్థినీలు కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్సలు అందేలా చూడాలని అక్కడే ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ , వరంగల్ ఎంజీఎం సూపరింటెంట్ చంద్రశేఖర్ లకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న చికిత్స గురించి సూపరిండెంట్ కలెక్టర్కు వివరించారు అనంతరం ఆమె జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి నేరుగా కిల వరంగల్ మండలం రంగసాయిపేట లోని టి ఎస్ ఆర్ డి ఎస్ సాంఘిక సంక్షేమ మహిళ కళాశాలకు బయలుదేరి వెళ్లారు. ఆర్డిఓ, ప్రిన్సిపాల్ సిబ్బంది తో కలిసి ఆమె స్వయంగా వంటగదని, నిల్వ ఉన్న ఆహార ధాన్యాలను, భోజనశాలను, నీటి సరఫరా చేసే బావిని వాటర్ ప్లాంట్లను ఆమె స్వయంగా తిరిగి పరిశీలించరూ. పరిసరాల అపరిశుభ్రత డ్రైనేజీలలో మొరుగునీరు నిల్వ ఉండడంపై ప్రిన్సిపల్ను గట్టిగా నిలదీశారు. అనంతరం ప్రిన్సిపాల్ సిబ్బందినీ ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, కొన్ని సూచనలు చేసారు. పేద విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్న గురుకుల అవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని తరగతి గదిలో విద్యార్ధుల సామాన్లను పెట్టకుండా చూడాలని, హాస్టల్ గదిలో మంచాలను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలని, పౌష్టిక ఆహారం తో నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని ఆదేశించరూ. జిల్లా విద్య వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిర్వహించిన వైద్య శిబిరం లో 26 మంది విద్యార్థులు తీవ్ర జ్వరం తో బడపడుతున్నట్లు గుర్తించే వరకు తెలియకపోవడం ఎంటని సిబ్బంది నీ నిలదీశారు.ఎవరైనా అనారోగ్య లక్షణాల తో బదపడినట్లు గుర్తిస్తే 108 ద్వారా ఎంజీఎంకి తరలించాలని అన్నారు. వంటకు వాడే పాత్రలను ఎప్పటికప్పుడు శు భ్రంగా ఉంచుకోవాలని, వంటలు వండేందుకు శుభ్రమైన నీరు వాడాలని, ఆకు కూరలను, కూరగాయలను పూర్తిగా కడిగిన తర్వాతనే వాడాలని, ఆహారం నిల్వ ఉన్న గదిలోకి, ఎలుకలు, క్రిమి కీటకాలు, రాకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలని, నిలువ ఉన్న ఆహార పదార్థాలకు నీరు తగలకుండా చూసుకోవాలన, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సురక్షితమైన నీటిని మాత్రమే తాగాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలకు తేమ తగలకుండా చూసుకోవాలని, వండిన ఆహార పదార్థాల పైన మూతలు ఉంచుకోవాలని, , ఆహారం తినే ముందు మలవిసర్జన తర్వాత కాళ్లు చేతులు సబ్బుతో కడుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కుళ్ళిపోయిన ఆహార పదార్థాలు తినకూడదని, వేడివేడి పదార్థాలు తినాలని, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారి హాస్టల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, గురుకులం సిబ్బంది ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పేదల గుడిసెలు కూల్చడం అమానుషం

- సిపిఎం కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏనుమాములో వ్యవసాయ మార్కెట్ రోడ్డు లోని చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద పేదలు వేసుకున్న గుడిసెలను ప్రభుత్వ అధికారులు కూల్చడం అమానుషమని సిపిఐ (ఎం) కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ బషీర్ అహ్మద్ అన్నారు. వారం రోజుల క్రితం చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద అధికారులు కూల్చిన గుడిసెలను శనివారం బషీర్ ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు పరిశీలించారు. అనంతరం పేదలు సిపిఎం ఆధ్వర్యంలో తిరిగి గుడిసెలు వేసుకున్నారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద గత సంవత్సరం సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్ హెచ్ నగర్ 2 ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకున్నట్లు తెలిపారు. జీవో నెంబర్ 58 59 ప్రకారం దరఖాస్తు చేసుకున్న పేదలకు ఖాళీ స్థలంలో ఇల్లు కట్టించి పట్టాలు ఇస్తామని పేద ప్రజలను ప్రభుత్వం నమ్మించి మోసగించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో పేదలంతా ఏకమై కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమన్నారు. అనంతరం శాఖ కార్యదర్శి జన్ను సురేష్ మాట్లాడుతూ చిన్న వడ్డేపల్లి చెరువు సర్వే నెంబర్ 300 లో 100 ఎకరాల భూమిలో భూ కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు 60 ఎకరాలకు పైగా ఆక్రమించారని ఆరోపించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికారులు వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో యంహెచ్ నగర్-2 శాఖ కార్యదర్శులు జన్ను సురేష్, దిడ్డి సుమన్, వట్టి కల్పన, వై రమేష్ జిల్లా సిఐటియు సభ్యులు దామెర రమేష్, బి ముకేష్, దార సునీత, రజిత, కనక లక్ష్మి, కళ్యాణి, గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని జయప్రదం చేయాలి

వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ-శాయంపేట



భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ఈనెల 5 నుండి 8 వరకు నిర్వహిస్తున్నామని, నియోజకవర్గ, జిల్లా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులతో తరలివచ్చి స్వామి వారి కపకు పాత్రులు కాగలరని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సురేఖ మండల సమాఖ్య సమావేశం మందిరంలో శనివారం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ ఆహ్వాన పత్రికలను నాయకులకు, కార్యకర్తలకు, జర్నలిస్టులకు, అధికారులకు ఆమె అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలలో 7 న శాయంపేట, ఘనపూర్ మండల వాసులకు ప్రత్యేక ఆహ్వానం ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుండి రుత్విలు హాజరై ఉత్సవాలను నిర్వహిస్తున్నారని తెలి పారు. అందరి సహాయ సహకా రాలతో ఆలయ నిర్మాణం పూర్తయి ందని, మండలంలోని 24 గ్రామాల లోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ప్రతి ఇంటికి ఆహ్వాన పత్రికను అందజేసి ఉత్సవాలలో పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-పర్వతగిరి





దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వుమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ కొనియాడారు.మండల కేంద్రం లోని దేవీలాల్ తండాలో శనివారం కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి గ్రామ ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ ఆధ్వర్యం లో డా.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ఫలాలు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి దబ్బెట నరసయ్య సోమారం ఎంపీటీసీ సరోజిన, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, పర్వతగిరి మండల్ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్, నారాయణపురం గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కందికట్ల అశోక్, నాయకు పంతులు నాయక్, బూత్ కన్వీనర్ పోకల శంకర్, సీనియర్ నాయకులు అంజి నాయక్, యాకోబు నాయక్, బాలాజీ, రవీందర్, ఎల్లయ్య, రాములు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా శనివారం యూత్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులను ఉన్నత విద్య చదివించిన విద్యా దాత అని, ఆరోగ్య శ్రీ పథకంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణ దాతన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కొంకపాక ఉపసర్పంచ్ రంగు రంజిత్ గౌడ్ ,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, వంతంగి దేవేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగం వెంకన్న, దెబ్బెట నరసయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య సురేందర్, బొట్ల కుమార్ ,గోపనపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాము పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

శాయంపేట : మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను వైయస్ఆర్ టిపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ మండల కన్వీనర్ మారపల్లి సుధాకర్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైయస్సార్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, శ్రీధర్, కుమార్ పాల్గొన్నారు.

శాయంపేటలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి కట్టయ్య చిందం రవి, రవీందర్, రఫీ, సదానందం, ప్రపంచ రెడ పాల్గొన్నారు.

ప్రజా బంధువు ఆరోగ్య ప్రదాత వై ఎస్ ఆర్ :

వరంగల్ : ప్రజా బంధువు ఆరోగ్య ప్రదాత వై ఎస్ రాజశేఖర రెడ్డి అని అన్నారు.వరంగల్ తూర్పు నియోజక వర్గంలో దివంగత నేత వై ఎస్ ఆర్ వర్ధంతి వేడుకలను శనివారం మైనార్టి నాయకులు మహ్మద్ అయూబ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ విచ్చేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతు వై ఎస్ లేని లోటు ఎవరు తిర్చలేనిదని, అయన పాలన రాష్టంలో సువర్ణ పాలన చేశారని అన్నారు. ఈ కార్యక్రమాంలో జన్ను రవి, కరేట ప్రభాకర్,దాసి రాందేవ్, వేలుగు సాంబేశం, గిన్నరం రాజు, వేణు, తజమ్ముల్, దినేష్, సుదకర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDL JUNIOR CIVIL JUDGE : AT WARANGAL
O.S.NO. 438 OF 2023

Between:-
1. Thotakuri Ravi Kumar
2. Devulapalli Rajitha
3. Chinthapatla Rama @ Rani
4. Jannatha Bhagyalaxmi

...Plaintiffs

AND

1. The Tahsildar, Khila Warangal.
2. The District Collector, Warangal.
3. To whom So Ever

...Defendants

To
WHOM SO EVER

...Defendant No.3

NOTICE

Whereas the Plaintiffs (i) Thotakuri Ravi Kumar, (ii) Devulapalli Rajitha, (iii) Chinthapatla Rama @ Rani and (iv) Jannatha Bhagyalaxmi filed the above suit for Declaration claiming the legal heirs of Late. Thotakoori Yellaiah, S/o Mallaiah as his grand children in respect of the property Sy.No.152/A extent AC.4-22 guntas, Khila Warangal Village and Mandal, Warangal District. The said suit is posted for public notice on 18-09-2023. If anybody has any objections or claims he may do so by appearing in the court on the said date.

//BY ORDER OF THE COURT//

Sd/- **SYED JAFER AHMED**
ADVOCATE
H.No.1-1-1279
Venkatadrinagar,
Kazipet, Hanumakonda
Date:02-09-2023 **Ph: 9966560981**



పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం పూర్తి భరోసనిస్తున్నాయి ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14,3వ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు రూ.33లక్షల 81వేల 596 విలువగల కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. దీనివల్ల ఎంతోమంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో విద్య వైద్యానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎల్లావుల లలిత యాదవ్, కార్పొరేటర్లు తూర్పటి సులోచన సారయ్య, జన్ను శిబారాణి అనిల్, డివిజన్ అధ్యక్షులు ముడుసు నరసింహ, నేరెళ్ల రాజు, సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్, గండ్రతి భాస్కర్, బబ్బు, పత్రి సుభాష్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు మాధవి, వివిధ శాఖల అధ్యక్షులు పసలాది మల్లయ్య, ఈర్ల రాజేందర్, జంగం రాజు నాయకులు పస్తం యాదగిరి, కొత్తపల్లి యాదగిరి, కొంగర సుదర్శన్, మచ్చర్ల స్టాలిన్, పిట్ట నగేష్, రాజ పోశాలు, విజయ, నవీన్, చోటు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఓ సి అందించిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన బొమ్మకంటి బిక్షపతి కుమారుడు గణేష్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా సీఎంఆర్ఎఫ్ నిధి నుండి ఎల్ ఓ సి రూ. 1,25,000 మంజూరు కాగా, శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఎల్వోసిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్, మాజీ సర్పంచ్ గుర్రం రవీందర్ కొప్పుల గ్రామం నుండి ముళ్లతాళ్ల మీదుగా పరకాలకు బీటీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, దీంతో 12 గ్రామాల ప్రజలకు, రైతులకు సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్లి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ మామిడి అశోక్, వార్డు సభ్యులు గుర్రం సుధాకర్, నాయకులు రాజయ్య పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అందుకున్న అక్షయ్ తేజ్, సన్మానించిన జడ్పీ చైర్పర్సన్


నవతెలంగాణ-శాయంపేట



ప్రపంచ దేశాలు, వాటి రాజధానులు, దేశాల కరెన్సీ, పిరి యాడిక్ టేబుల్ ను కేవలం ఆరు నిమి షాల సమయంలో అప్పగించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డును అక్షయ్ తేజ్ సొంతం చేసుకున్నాడు. అతని ప్రతిభ ను గుర్తించిన వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి శనివారం శాలువాతో సత్కరించి నగదు ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే... శాయంపేట గ్రామానికి చెందిన బాసాని రవి రాధిక కు ఒక కుమారుడు, కుమార్తె కలరు. కుమారుడు అక్షయ్ తేజ్ వెంకటాపూర్, మొగుళ్ళపల్లికి చెందిన మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. అతనిలోని ప్రతిభను, మెమొరీ పవర్ ను గుర్తించిన ప్రైవేటు టీచర్ రఘు అతనికి దేశాలు, రాజధానిలు, కరెన్సీ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చాడు. కేవలం ఆరు నిమిషాల్లో అప్పగించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అవార్డు సొంతం చేసుకున్నాడు. ఆగస్టు 15న ఎం జె బి పి గురుకుల పాఠశాలలో అవార్డును అందించారు. ఈ విషయాన్ని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, శాయంపేట ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్ వరంగల్ జడ్పీ చైర్పర్సన్ జ్యోతి దష్టికి తీసుకురాగా ఆమె స్పందించి అక్షయ్ తేజ్ ను శాలువాతో సత్కరించి మంచి పుస్తకాలు కొనుకోవాలని నగదు ఆర్థిక సహాయం అందించి అభినందించారు. అక్షయ్ తేజును ఆదర్శంగా తీసుకొని మిగిలిన విద్యార్థులు కూడా అవార్డులు సాధించాలని జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి తెలిపారు..

పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన తహసీల్దార్.

నవతెలంగాణ-నడికూడ



ఓటర్ల ప్రత్యేక కార్యక్రమం సెప్టెంబర్ 2, 3 తేదిలలో అనగా నేడు రేపు (ప్రత్యేక క్యంపెయిన్) అన్ని పోలింగ్ కేంద్రాలలో ఖచ్చితముగా హాజరై ఉండాలనీ సంబంధిత బిఎల్ ఓ లకు సూచించారు. బిఎల్ ఓ లు తమ సంబందిత పిఎస్ లలో ఉదయం 10 గం నుండి సాయంత్రం 5 గంటలవరకు ఖచ్చితముగా ఉండవలెను. ప్రతి బిఎల్ ఓ లు ఫారం 6, 6బి, 7, 8, మాన్యువల్ ఫామ్స్ లను కలిగి ఉండవలెను. మీ పిఎస్ కు సంబందించిన అక్టోబర్ 1-2023 నాటికి 18 సంఒఐ లు నిండబోయే వారు ప్రతి యువతను గుర్తించి వారికీ వోటు హక్కు కల్పించుటకు దరఖాస్తు మీ దగ్గర వచ్చిన ఫామ్స్ ను సాయంత్రం నాలుగు గంటల వరకు తహసిల్దార్ ఆఫీసు లో అప్పగించాలి. ప్రతి బిఎల్వోలు మీ పోలింగ్ స్టేషన్ నందు ఉదయం 10 నుండి సాయంత్రం5 వరకు ఉండాలని తహసిల్దార్ నాగరాజు ఆదేశించారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలానికి నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన టి. వెంకట స్వామిని శనివారం మండల బీ ఆర్ ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి డైరెక్టర్లు రతన్ రావు. యుగేందర్ రావు. రైతుబంధు మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్ టి.సోమారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, నాయకులు జంగిలి బాబు, సతీష్ రావు, బొట్ల భాస్కర్, సీనియర్ నాయకులు, రాపాక వెంకన్న, శీను, హరీష్, వీరాచారి,ఎల్లయ్య, చిన్నపెల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ
ఆదివారం | సెప్టెంబర్ 03, 2023 | www.navatelangana.com

నేడు బచ్చన్నపేటకు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ బచ్చన్నపేట

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి నేడు ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రానికి రానున్నట్లు కొన్నె గ్రామ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్, వీఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి, తమ్మడపెల్లి గ్రామ సర్పంచ్ మేకల కవిత రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బచ్చన్నపేట మండల రైతు సమన్వయ సమితి సభ్యురాలు గొడుగు నవనీత శ్రీనివాస్ కూతురు అనూష వివాహం బచ్చన్నపేట శ్రీనిధి గార్డెన్‌లో 12 గంటలకు జరుగుతుంది. ఈ వివాహానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించరున్నారని వారు తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ మిలీనియం ఆధ్వర్యంలో టై, బెల్టులు పంపిణీ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలియన్ అధ్యక్షుడు కాముని శ్రీనివాస బాబు అధ్యక్షతన స్థానిక వీవర్స్ కాలనీలో శనివారం విద్యార్థులకు బెల్టులు, టైలు పంపణీ చేశారు. వివర్స్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలోని 110 మంది విద్యార్థులకు దాదాపు 7 వేల విలువ గల టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివస్ మాట్లాడుతూ పేద ప్రజలకు సామాజిక సేవలకు లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గాదె వెంకటేశ్వర్లు, పూర్వ అధ్యక్షుడు బైరు వెంకటేశ్వర్లు, సభ్యులు కోడం శ్రీనివాసు, బొంతపల్లి నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వల్మిడీ ఆలయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

పనులను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

దక్షిణ అయోధ్యగా పేరుగాంచి భద్రాద్రిగా ఎలుగొందుతున్న వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం పునర్ ప్రారంభానికి సర్వం సిద్ధమైందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ నెల 4న జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మిడీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను, శంకుస్థాపన, ప్రారంభోత్సవ ప్రదేశాలను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌లతో కలిసి మంత్రి ఎర్రబెల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ టూరిజం ప్యాకేజీ లో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ వల్మిడీ ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టారని తెలిపారు. ఈనెల 4న ఆలయ పునర్ ప్రతిష్ఠాపన కోసం సర్వం సిద్ధం చేశామన్నారు. ప్రారంభోత్సవానికి రానున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈనెల ఒకటి నుండే ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. పాలకుర్తి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిదేందుకు ఎంతో కృషి చేశామన్నారు. మహిళ సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. సిఏలు డ్వాక్రా మహిళలు సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో మహిళలు ఆత్మ గౌరవంతో జీవిస్తూ ఆర్థిక అభివృద్ధిని సాధిస్తున్నారని అన్నారు. పాల్కూరు సోమనాథుడు, బొమ్మెర పోతన, వల్మిడి ఆలయాలను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దామన్నారు. ఈనెల 4న పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అనంతరం హరిత హెూటల్ నిర్మాణానికి తల సేకరణకై పరిశీలించారు. ఎర్రబెల్లి చారి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వల్మిడి ఆలయానికి వెండి విగ్రహాలను బహుకరించిన శ్రీకాంత్ గౌడ్

ఈనెల 4న మండలంలోని వల్మిడీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పునర్ ప్రతిష్టాపనకు కావలసిన వెండితో తయారుచేసిన ఉత్సాహ విగ్రహాలను శ్రీకాంత్ గౌడ్ పంచాయతీ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ఆలయానికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట

ముత్తిరెడ్డి, పల్లా, పోచంపల్లి మధ్య - ముదురుతున్న పొలిటికల్ వార్

అయోమయంలో బీఆర్ఎస్ శ్రేణులు - ఎటూ తేలని టికెట్ వ్యవహారం

ఎవరికి వారే బలనిరూపనలకు ప్రయత్నం - పోలీస్టేషన్‌కు వెళ్లిన వ్యవహారం







నవతెలంగాణ-జనగామ

జనగామ నియోజకవర్గ కారులో కుమ్ములాటలు మరింత పెరిగాయి. జనగామ బీఆర్ఎస్ టికెట్ వ్యవహారం నేటికి ఎటుతేలలేదు. బీఆర్‌ఎస్‌లో మూడు ముక్కలాట సాగుతుంది. ఒకే పార్టీకి చేందిన ముగ్గురు ఆశావాహులు తీవ్రపోటీ పడుతున్నారు. ఎవరికి వారే తమ రీతిలో ప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ఆధినాయకుల మెప్పు పొందేందుకు గాను ఎవరికి వారు భలనిరూపణ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎవరికి వారు విడిపోయి వారి వారి వర్గాలను చేరదీసుకునే ప్రయత్నంలో ఉన్నారు. దీనితో పాటుగా తమకు అనుకూలంగా ఉన్న అధినాయకుల ప్రత్యక్షం కోసం హైదరాబాద్‌కి చెక్కర్లు కొడుతున్నారు.

బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట...

బీఆర్ఎస్ జనగామ నియోజక వర్గ టికెట్ కేటాయింపు ఝటిలంగా మారింది. ఒకే పార్టీ నుంచి ముగ్గులు ఆశావాహులు పోటీ పడుతున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితులుగా చెప్పుకునే ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మరో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివార్ రెడ్డిలు తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఇక్కడి వరకు వ్యవహారం బాగానే ఉంది. కానీ ఈ ముగ్గురిలో వ్యవహారం నువ్వా..? నేనా..? అనే పరిస్థితి చేరింది. జనగామ నియోజకగ వర్గంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన శ్రేణులు మూడు గ్రూపులుగా విడిపోయారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇప్పటికే నియోజక వర్గంలోని బీఆర్ఎస్ పార్టీతో పాటు కొంత మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులైన సర్పంచ్, ఎంపిటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలతో పాటు, చేర్యాల, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్లు, మెజార్టీ పార్టీ నాయకులను కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి చాలా సందర్భాలలో ఆరోపించారు. అలాగే మగిలిన కొంత మంది బీఆర్ఎస్ నాయకులను, సర్పంచ్‌లు, మరికొంత మంది పార్టీ క్యాడర్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ వెంట ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇక పోతే ప్రస్తుత స్థానిక జనగామ ఎమ్మెల్యే వేంట మిగిలింది కొద్దిమంది మాత్రమేనని పల్లా వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. పార్టీ శ్రేణులకు సక్రమంగా చూసుకోక పోవడంతోనే తాము పల్లా వర్గంలో చేరాల్సి వచ్చిందని కొందరు బీఆర్ఎస్ సర్పంచ్‌లు చెపుతున్నారు.

ముదురుతున్న బీఆర్ఎస్ పొలిటికల్‌వార్...

జనగామ బీఆర్ఎస్‌లో పొలికల్ వార్ రోజురోజుకు మరితం ముదురుతుంది. ఒకరినొకరు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. పల్లా వర్గీయులు ప్రస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి భూకబ్జాలు, అవినీతి ప్రోత్సహిస్తున్నాడని విమర్శలు చేస్తున్నారు. ప్రజా సమస్యలు పట్టని ముత్తిరెడ్డికి టికెట్ వద్దు పల్లా రాజేశ్వర్ రెడ్డికే ఇవ్వాలని తెగేసి చెపుతున్నారు. ముత్తిరెడ్డి వద్దూ పల్లా ముద్దు అంటూ నినాదాలు చేస్తున్నారు. మరో పక్కా ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచరులు పల్లా పైన ఘాటుగా విమర్శలు చేస్తున్నట్లుగా తెలుస్తుంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి డబ్బుల సంచులు తీసుకవచ్చి బీఆర్ఎస్ సర్పంచ్‌లను, ప్రజా ప్రచినిధులును కొనుగోళ్లు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. 246 మంది పట్టా లాండ్‌ను పల్లారాశ్వేర్ రెడ్డి ఖాజేశారని స్వయంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆరోపిస్తున్నారు. వీరి ఇరువురి మధ్య వ్యవహారం ఇలా ఉంటే అదే పార్టీకి చేందిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చాపకింది నీరులా జనగామ నియోజక వర్గంలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను గుట్టుచప్పుడు కాకుండా పిలిపించుకుంటూ వారికి తాయిలాలు అందిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

పోలీస్టేషన్‌కు చేరిన యవ్వారం...

రోజురోజుకు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిల వర్గ పోరు తీవ్ర స్థాయికి పోయింది. ఇరు వర్గాలకు వ్యక్తులు చేసుకుంటున్న వ్వహరం కాస్త పోలీస్టేషన్ వరకు చేరింది. పల్లాపై ముత్తిరెడ్డి వర్గీయుడు తిప్పారపు విజయ్ చేసిన వాఖ్యలపైన పల్లా వర్గానికి చేందిన కేశినేని రాకేష్ రెడ్డి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు జనగామ సీఐ తిప్పారపు విజయ్‌ని పిలిపించి విచారణ చేసినట్లు తెలిసింది. ఈ యవ్వారంపై శనివారం ముత్తిరెడ్డితో సహా ఆయన వర్గీయులు తీవ్రంగా మండి పడ్డారు. ఏకంగా జనగామ చౌరస్తాలో డాక్టర్ అంభేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి అర్ధన్న ప్రదర్శనలు నిర్వహించారు. ముత్తిరెడ్డి వార్గీయులు ఈ సందర్భంగా పల్లా ఖబర్ధార్ అంటూ నినాదాలు చేశారు.

అయోమయంలో నాయకులు, కార్యకర్తలు...

బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఎవరికి ప్రకటించక పోవడంతో అభ్యర్థి ఎవరనేది నాయకులు, కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. ఒక పక్క ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, మరోపక్క పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలు తమకు అనుకూలంగా ఉన్న ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను పిలుపించుకొని రహస్య సమావేశాలకు వారు హాజరైన ఫోటోలు వాట్సాప్‌లలో, సోషల్ మీడియాలలో చెక్కర్లు కొడుతున్నాయి. ఏ నాయకుడు పిలుస్తే వెళ్లాలో..? ఎవ రికి పార్టీ టికెట్ ఇస్తుందో..? ఎవరికి దగ్గరగా ఉండాలో..? తెల్సుకోలేక పార్టీ శ్రేణులు అయోమయంలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా బీఆర్ఎస్ టికెట్ ఎవరికో ఒకరికి ప్రకటించి మిగిరిన వారికి సర్దిచెప్పాలని ఆ పార్టీ వర్గీయులు కొందరు కోరుకుంటున్నారు. లేకుంటే వీరి ఇరువురి వర్గీయులు భౌతిక దాడులకు దిగే అవకాశం ఉందని పలువురు ఆ పార్టీకి చెందిన నాయకులు చెప్పుకుంటున్నారు.

అభివృద్ధికి దిక్సూచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి









నవతెలంగాణ-జఫర్‌గడ్

వైయస్ రాజశేఖరరెడ్డి 14వవర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్, వార్డ్ మెంబర్ కుక్కలు ఎల్లయ్య వైఎస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శనివారం మండల కేంద్రంలో స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి నర్సయ్య, మంచాల రాజు, మంచాల బిక్షపతి, తాటికాయల పెంటయ్య, బొడ్డు ఎల్లయ్య, కుంటాల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతప్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం సీఎంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన పథకాలు చిరస్మరణీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పట్టణ, మండల, యూత్ నాయకులు, కౌన్సిలర్లు ఎంపీటీసీలు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకురాలు, ఆ మీడియా ఇంచార్జి పిట్టల సతీష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దాసరి క్రాంతి, లీగల్ సెల్ జిల్లా కార్యదర్శి అలేటి సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు వైయస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక గిన్నిగడ్డలోని వైయస్సార్ విగ్రహానికి పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ నాయకులు తోట సత్యం తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కష్ణస్వామి, కిసాన్ జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఓబిసి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ సీతకింది మల్లేశం, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, జాఫర్ షరీఫ్, కట కృష్ణ, కాముని శ్రీనివాస్, మీడియా ఇన్చార్జి ఎండి మాజీద్ పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు శనివారం నియోజక వర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్సార్ ప్రజల మేలు కోరి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కుంభం ఉపేందర్, జంపాల శ్రీనివాస్, పొన్న శేఖర్, మధు, ప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వైఎస్సార్ టీపీ జిల్లా నాయకులు బత్తిని కిరణ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఊరడి శ్రీను, సాంబరాజు, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం

నవతెలంగాణ-రఘునాథపల్లి

పాలకవర్గాల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ధరల పెరుగుదలపై సీపీఐ(ఎం) దశల వారి పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటి నుండి గ్రామశాఖల స్థాయిలో నిరసన ప్రదర్శనలు 6వ తారీఖు వరకు ఉంటాయన్నారు. సెప్టెంబర్ 7న మండల కేంద్రాలలో ధరలపెరుగుదలపై పాలకుల విధానానికి నిరసనగా ప్రదర్శనలు ఉంటాయన్నారు. సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా 17న ముగింపు సందర్భంగా జన సమీకరణ చేయాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించి పోరాటాన్ని ప్రజలకు వివరించాలని రాపర్తి రాజు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా పోరాటాల ఫలితంగానే పేదలకు దక్కాల్సిన గృహాలు, ఇళ్ల స్థలాల పంపిణీ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అమలుపై సీపీఐ(ఎం) దశల వారి పోరాటాలు నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బుక్క చందు నాయక్, పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, శాగ సాంబరాజు, కవాటి మహేందర్, ఆరూరి లక్ష్మయ్య, బండ్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన



నవతెలంగాణ-జఫర్‌గడ్

శ్రావణమాసంలో జఫర్‌గడ్ వేల్పుగొండ గుట్టపై భక్తుల సౌకర్యార్థం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుండి చక్కటి స్పందన లభిస్తుందని భోజన నిర్వాహణ కమిటీ అధ్యక్షులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి దేవున్ని దర్శించుకునేందుకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం జఫర్‌గడ్ ఆర్యవైశ్య సంఘం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. మూడవ శనివారం రోజున వెయ్యి మంది భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెన్కో చీఫ్ ఇంజనీర్ టీ.నారాయణ, రామడుగు ఆనందం, వైశ్యసంఘం నాయకులు బోనగిరి నాగరాజు, పాలకుర్తి రాజన్నదాంశెట్టి రామయ్య, బోనగిరి శ్రవణ్ కుమార్, పూర్ణచందర్, బెలిదె హరిశంకర్, గంధ సీతారాములు, చిన్న సోమేశ్వర్, వేణుగోపాల్, సీతారామయ్య మహిళలు కమల, శ్రావ్య, అనిత, అంబిక, సమత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మట్టి సేకరణ కార్యక్రమం

నవతెలంగాణ-లింగాలఘనపురం

భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మేరామట్టి మేరాదేశ్ కార్యక్రమంలో ఆజాదిక అమత్ మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతోపాటు బండ్లగూడెం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు గొరిగే సంపత్ ఆధ్వర్యంలో శనివారం కలశం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి ఇంటింటికి మట్టి సేకరణ కార్యక్రమం చేయడం జరిగింది. మండల కేంద్రంలో బొడ్రాయి వద్ద వేద పండితులు ఉమామహేశ్వరశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి కెమీడీ నాగరాజు, మండల ఉపాధ్యక్షులు నల్ల బాబురావు, దయాకర్ రెడ్డి, బిసి మోర్చా అధ్యక్షులు చౌదరపల్లి సతీష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నర్సింగ ఉపేందర్, యువ మోర్చా అధ్యక్షులు జుట్టు యాకేష్, బూత్ అధ్యక్షులు కెలపు నాగరాజు, కెమిడి పరశురాములు, మేడ శీను, యువ మోర్చా నాయకులు రమేష్, లింగాల ఆదిత్య కొంగరి మధు, కార్తీక్, సంతోష్, బండ్లగూడెం బూత్ అధ్యక్షులు అనిల్, సందీప్ తదితరులు పాల్గొనడం జరిగింది.

జనసేన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఘనంగా జరిగాయి. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి ఆధ్వర్యంలో చిల్పూరు గుట్టలో బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానం, నియోజకవర్గ కేంద్రంలోని తిరుమలనాథ స్వామి ఆలయంలో జనసైనికులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద అన్నదానం చేశారు. పారిశుధ్య కార్మికులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో పృథ్వి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అధినేత ఆశీస్సులతో జనసేన పార్టీ నియోజకవర్గంలో పోటీ చేసి మార్క్ చూపిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల సైదులు యాదవ్, బాషాబోయిన సమ్మయ్య, మునిగాల పవన్, మహమ్మద్ రజాక్, గాదె విజయ్, పోలె ప్రశాంత్, శెట్టే రాజేష్ యాదవ్, అక్కినపల్లి సాయి, మెడిద ప్రశాంత్ రెడ్డి, సంజయ్, బన్నీ, నిఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

సీఎం కేసీఆర్ ఎన్నికల సందర్భంగా జనగామ జిల్లాకు ఇచ్చిన హామీలను వేటనే అమలు చెయ్యాలని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రోజున పాలకుర్తి మండల కేంద్రంలోని చిట్యాల ఐలమ్మ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తిని అభివృద్ధిలో ఆమడ దూరంలో నిలిపారని అన్నారు. పాలకుర్తిలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు తప్ప అమలు చేయడం మరిచారన్నారు. పాలకుర్తి ప్రాంతానికి త్రాగునీరు సాగునీరు అందించడంలో విఫలమయ్యారన్నారు. పాలకుర్తిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాల్సిన మంత్రి దయాకర్‌రావు ఇచ్చిన హామీని మరిచి కుర్చీని కాపాడుకున్న పనిలో ఉన్నాడన్నారు. జనగామ జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములను అధికార పార్టీకి చెందిన నాయకులు ఆక్రమించుకుంటున్నారని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా చూస్తూ ఉంటున్నారు అన్నారు. జనగామ జిల్లాలో భూ కబ్జాదారులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు హత్య రాజకీయాలకు తెర లేపుతూ జిల్లాను భ్రష్టు పట్టిస్తున్నారు. బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ శివారులో గల 174 సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమిని అధికార పార్టీకి చెందిన బచ్చన్నపేట జెడ్పిటిసి భాగ్యలక్ష్మి భర్త ఆయన గిరబోయిన అంజయ్య అసైన్ భూమిని ఆక్రమించుకొని అట్టి భూమిపై స్టేటస్కో ఆర్డర్‌ను తీసుకువచ్చి భూ కబ్జాకోరుగా మారాడన్నారు. కోర్టును తప్పుదోవ పట్టించి తీసుకువచ్చిన స్టేటస్కో ఆర్డర్ను రద్దు చేయాల్సిన జిల్లా కలెక్టర్ రద్దుచేయకుండా నిర్లక్ష్యం చేయడం వలన అట్టి భూమిపై పోరాటం చేస్తున్న రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను హత్య చేయించిన పరిస్థితి జనగామ జిల్లాలో ఉందన్నారు. ఇప్పటికైనా 174 సర్వే నెంబర్ పై ఉన్న స్టేటస్కోను కలెక్టర్ వెంటనే రద్దుచేసి అన్యాక్రాంతమైన అసైన్డ్ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. సీఎం పర్యటన లోపు స్టేటస్కో ఆర్డర్ కలెక్టర్ రద్దు చేయకపోతే సీఎం దృష్టికి తీసుకుపోవడం కోసం బచ్చన్నపేట జనగామ ప్రజలు చలో పాలకుర్తికి తరలివస్తారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, చిట్యాల సోమన్న, ఎండి షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య సోమ సత్యం, మాసంపల్లి నాగయ్య పనికిరా రాజు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుంది

బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒక్కటే : ఏఐసీసీ సభ్యులు, వరంగల్ పార్లమెంట్ పరిశీలకులు రవీంద్ర ఉత్తమ్ రావు దాల్వి



నవతెలంగాణ-పాలకుర్తి

అభివృద్ధి ప్రజా సంక్షేమం అమలు కోసం కాంగ్రెస్ చెప్పింది చేస్తుందని, కాంగ్రెస్ తోనే దేశ, రాష్ట్ర ప్రజలకు మనుగడ ఉంటుందని ఏఐసీసీ సభ్యులు, వరంగల్ పార్లమెంటు పరిశీలకులు రవీంద్ర ఉత్తమ్రావు దాల్వి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన వరంగల్ పార్లమెంట్ స్థాయి పాలకుర్తి నియోజకవర్గం సమావేశంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి, పీసీసీ సభ్యులు జంగా రాఘవరెడ్డి,డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య, నాయకులు దొమ్మాటి సాంబయ్య నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడితో కలిసి దాల్వి మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్‌లో ఉత్తేజాన్ని నింపిందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కుటుంబ పాలన సాగుతోందని, ఒకే కుటుంబంలో రాజకీయ ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్, మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, సురేష్, రామ్ రెడ్డి లతో పాటు ముత్తారం ఎంపీటీసీ బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్, భాస్కర్, భాస్కర్ నాయక్, ఐలేష్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో స్నేహం ఉంటే రాజకీయ సన్యాసం తీసుకుంటా...

బీఆర్ఎస్ పాలనను అంతమొందించేందుకు కాంగ్రెస్‌ని పటిష్టం చేస్తున్నామని, కొంతమంది కావాలని బీఆర్ఎస్ కోవర్ట్ అని దుష్ప్రచారం చేస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులతో ఎలాంటి స్నేహం ఉందని నిరూపించిన రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్‌పాలకుర్తి నియోజకవర్గం నాయకులు ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం యాకసోమయ్య, ప్రదీప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఘనగాని రాజేందర్ గౌడ్, గండిపెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ నిర్వహించాలని రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-కొడకండ్ల

తెలంగాణ రాష్ట్రం సాధించుకొని తొమ్మిదేళ్లు గడిచిన నేటికీ నిరుద్యోగ సమస్య వెంటాడుతుందని ఎస్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ అన్నారు. శనివారం ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బలుమూరి వెంకటాదేశాల మేరకు ఎస్ఎస్‌యుఐ పాలకుర్తి నియోజకవర్గం మండల కేంద్రంలో మెగా డీఎస్సీ నిర్వహించాలని కోరుతూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఎస్‌యుఐ జనగామ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్ సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగ సమస్య తీవ్రతరమైందని 9 సంవత్సరాలు గడిచిన నేటికీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు యువత ముందుండాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ నిర్వహించి 25వేలతో డీఎస్సీ నిర్వహించాలని బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వానలకు తెగిపోయిన మత్తడికి శాశ్వత పరిష్కారం చేయాలి : రాజ్ కుమార్



నవతెలంగాణ-జఫర్‌గడ్

తెగిపోయిన మత్తడికి శాశ్వత పరిష్కారం చేయాలని స్టేషన్‌ఘన్పూర్ మార్కెట్ డైరెక్టర్ పెద్దల రాజ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గతంలో భారీ వర్షాలకు తిమ్మాపూర్ చెరువు మత్తడి పడి తెగిపోవడం జరిగింది. మత్తడిని శనివారం మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మత్తడి పూర్తిగా తెగిపోవడం వల్ల చెరువులోని నీరు బయటకి వృథాగా పోతుందని తెలియజేశారు. గ్రామ ప్రజాప్రతి నిధులు అధికారులు పట్టించుకోని మత్తడి పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామ రైతులు ప్రజలు తెగిపోయిన మత్తడిని ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు మత్తడి నుండి నీరు బయటికి వెళ్లకుండా మత్తడిని పునరుద్ధరణ పనులు చేపట్టాలని తెలియజేశారు. చెరువులోని నీరు ముత్తడి ద్వారా పూర్తిగా బయటికి వెళ్లిపోతున్నాయి. రైతులకు పంట పండించుకోవడానికి సరిపడా వాటర్ ఉండకుండా వెళుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ సన్నాహాలను స్వాగతిస్తున్నాం : యూటీఎఫ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఉపాధ్యాయుల ఉద్యోగన్నతి, బదిలీల షెడ్యూల్పై ఏడు నెలలుగా కొనసాగుతున్న స్టే హైకోర్టు ఎత్తివేయడాన్ని మా సంఘం స్వాగతిస్తున్నదనీ టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మాడిశెట్టి కృష్ణమూర్తి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎనిమిదేండ్లుగా ఉద్యోగన్నతి, ఐదేండ్లుగా బదిలీలు ప్రక్రియ చేపట్టకపోవడంతో వేలాది ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ ప్రభుత్వం బదిలీలు, ఉద్యోగన్నతి షెడ్యూల్ విడుదలకు సన్నాహాలు చేస్తున్న దరిమిలా సంతోషం వ్యక్తం చేశారు.

మధ్యాహ్న భోజనానికి స్టవ్ సిలిండర్లు వితరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని 24 వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట చేయడానికి స్థానిక వార్డు కౌన్సిలర్ మారినేని వెంకన్న స్టవ్ సిలిండర్ బహుకరణ చేశారు. శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన సభలో ఇటీవల మృతి చెందిన తన తమ్ముడు మారినేని దామోదర్ జ్ఞాపకార్థం మారినేని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల వంట కోసం పది వేల రూపాయలు విలువైన స్టవ్, సిలిండర్ దానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు మరినేనే కిరణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు కాలనీవాసులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, మధ్యాహ్న భోజన కార్మికురాలు మారేడు కలమ్మ, కాలనీవాసులు సత్యనారాయణ, గుర్రాల శ్రీనివాస్, నాగరాజు, ఉపాధ్యాయులు, అంగనవాడి టీచర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కోసం ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మహాదీక్ష



నవతెలంగాణ-కురవి

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్ పిలుపు మేరకు మెగా డిఎస్సీ కోసం ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో మహా నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్‌యుఐ డోర్నకల్ నియోజకవర్గ అధ్యక్షులు బానోత్ రమేష్‌నాయక్ పాల్గొని నిరసన కారులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపిస్తుందని మెగా డిఎస్సీని 25,000 మందితో వెంటనే ప్రకటించాలని, డీఎస్సీలో ప్రమోషన్ ఖాళీలను చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆర్ట్, క్రాఫ్ట్ ఖాళీలను ప్రకటించాలని, విద్యా వ్యవస్థను ప్రైవేట్ కంటే దీటుగా ప్రతిష్టం చేయాలని, స్టూడెంట్ రేషియో కాకుండా సబ్జెక్టురేషన్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలగాని శ్రీనివాస్, వీరన్న, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ఎంపీపీ ఈదురు రాజేశ్వరీ ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని చిట్యాల గ్రామంలోని పలు వీధుల్లో తిరుగుతూ వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన వల్మిడి ఆలయాన్ని సెప్టెంబర్ 4న సీఎం కేసీఆర్, చిన్నజీయర్ స్వామి, మంత్రి హరీష్‌రావులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రారంభోత్సవానికి మండల నుండి భక్తులు భారీఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి రమేష్, వార్డుసభ్యులు రాపోలు అన్నపూర్ణ, ఆవుల వసంత కొమురెల్లి, గుంటుక కుమారస్వామి, ఉపాధ్యక్షుడు మొగులగాని హరీష్, వల్లపు పరమేష్,మండల బీసీసెల్ ఉపాధ్యక్షుడు ఆవుల సోమన్న, నాయకులు ఎండీ రహీం, ఈదురు లచ్చమ్మ, ఈదురు ఎల్లమ్మ, కొయ్యేడి రామూర్తి, కొయ్యేడి వీరయ్య లింగాల రమేష్, రాపోలు సోమయ్య ఆలయ ధర్మకర్తలు కొల్లూరి నారాయణ, పులుగుజ్జా బిక్షపతి, సీసీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన టీచింగ్ పోస్టులను భర్తీ చేయుటకు జిల్లాలోని మహబూబాబాద్‌లోని పి.జి.టి ఇంగ్లీష్‌నకు జనరల్ అభ్యర్థులు, డోర్నకల్ నందు మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల పి.జి.టి ఇంగ్లీష్, జూనియర్ కళాశాలలోని డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టునకు స్త్రీలు మాత్రమే అర్హులుగా సంబందిత సబ్జెక్టులలో పి.జి. బి.ఈ.డితో మూడు సంవత్సరాల టీచింగ్ అనుభవం ఏదైనా డిగ్రీ మరియు పి.జి.డి.సి.ఎ అర్హత కలిగి ఉండవలెనని తెలిపారు. తొర్రూరు బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలోని జూనియర్ లెక్చరర్ ఇంగ్లీషు పోస్టునకు ఇంగ్లీషులో పి.జి. బి.ఈ.డితో మూడు సంవత్సరాల టీచింగ్ అనుభవం ఉండవలెనని అన్నారు. అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఈనెల 4 నుండి 8వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి. శ్రీనివాస రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మహబూబాబాద్ జిల్లా నివాసులై ఉండవలెనని అర్హత కలిగిన అభ్యర్థులకు డెమో టీఎంఆర్ఈఐఎస్ సొసైటీ, హైదరాబాద్ నందు నిర్వహించునని అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో పాటు విద్యార్హత నకలు కాపీలను పైనతెలిపిన తేదీలలో ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కలెక్టరేట్‌లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం ఎఫ్.17 మొదటి అంతస్తు నందు సమర్పించవలెనని వివరాలకు 7396691373, 9885983942 నెంబర్లలో సంప్రదించగలన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

మండల అభివద్ధి కమిటీ చైర్మన్ శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సర్పంచ్ జాటోత్ చిలకమ్మ హేమని అన్నారు. శనివారం రామచంద్రు తండాకు చెందిన జాటోత్ అరుణ్ (25) ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించి, రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో బీఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని చెప్పారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. వారి వెంట దశరథ్, హేమని, బోజ్యా ప్రదీప్, కిషన్, గలీయ, దేవ, బోజ్యా, యాకు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్ : ఎస్సై సతీష్



నవతెలంగాణ-నరసింహులపేట

తెల్లవారుజామున జయపురం, కౌసల్యదేవిపల్లి, అకేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లుని పట్టుకొని బండి వెంకన్న, తోపు వెంకన్న ఇద్దరి పై కేసు నమోదు చేసి ట్రాక్టర్లు జప్తు చేసినట్లు స్థానిక ఎస్సై సంతోష్ తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే నల్ల బెల్లం, పట్టిక, నాటుసారా తయారు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇసుక రవాణా చేస్తే మాకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను ఆయన కోరారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరు నిందితులకు రిమాండ్



నవతెలంగాణ-పెద్దవంగర

చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పెద్దవంగర ఎస్సై రాజు అన్నారు. గత నెల 28న చిట్యాల గ్రామంలో జరిగిన చోరీ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై తెలిపారు. శనివారం ఆయన మీడియా ఎదుట నిందితులను ప్రవేశపెట్టి, వివరాలు వెల్లడించారు. చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు లచ్చమ్మ ఇంట్లో గత నెల 28 న రూ.42 వేలు విలువచేసే బంగారం, వెండి ఆభరణాలు, నగదు చోరీకి గురయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు క్లూస్ టీంతో వెళ్లి విచారించారు. వేలిముద్రల ఆధారంగా అదే గ్రామానికి చెందిన ఈదురు నవీన్, ఈదురు నగేష్ లను నిందితులుగా గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకుని, విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. చోరీకి గురైన మొత్తాన్ని నిందితుల నుండి రికవరీ చేసుకుని, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజారాం, శ్రీనివాస్, కొయ్యడ సురేష్, విజయ్ భాస్కర్, సుంకరి ప్రశాంత్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలించిన తహసీల్దార్



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి తగు సూచనలు చేసినట్లు నెల్లికుదురు తహసిల్దార్ కోడి చింతల రాజు తెలిపారు. మండలంలో జరగబోయే ఎన్నికల్లో ప్రత్యేక ప్రచారంలో బాగంగా నైనాల, తార్‌సింగ్‌బావి తండా, బ్రాహ్మణకొత్తపల్లి పోలింగ్ కేంద్రాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా యువతీ యువకులు ఎంతమంది ఓటు హక్కును నమోదు చేసుకున్నారని ఆ ఓటు హక్కు ఇలా నమోదు చేసుకోవాలని విషయంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ఓటర్ లిస్టులో గ్రామానికి చెందిన వ్యక్తుల ఫోటోలు తప్పుబడిన పోలింగ్ కేంద్రాలలో ఒక కేంద్రం నుంచి వేరే ఒక కేంద్రానికి పడితే అనే విషయాలపై ఆయా గ్రామాల బూతులు లెవెల్ ఆఫీసర్‌తో ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎంతమంది డిలీట్ చేశారు, ఎంతమంది నూతన ఓటర్లుగా చేర్చారు అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో ఏఎస్ఓ ప్రసన్న బూత్ లెవెల్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు









నవతెలంగాణ-మహబూబాబాద్

వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మానుకోటలో శనివారం ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల వైయస్సార్ విగ్రహానికి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతుల కష్టాలను చూసి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతుల కష్టాలను తీరుస్తానని మాట ఇచ్చి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఆదర్శవంతమైన గొప్ప నాయకుడు వైయస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నెం శ్రీకాంత్ రెడ్డి, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణపురపు అంజయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాధా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ నాయక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు రియాజన్ సారీ, మాజీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్, ఎస్ఎస్ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తిప్పర్తి శ్రీధర్, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ తూల ప్రణయ్, జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ పిట్టల నవీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నీరుటి లక్ష్మీనారాయణ, నర్సింగ, శ్రీనివాస్, పూర్ణచందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొత్తగూడ : పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్యలు అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో వైయస్సార్ చిత్రపటానికి కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, కొత్తగూడ 2 ఎంపీటీసీ బూర్క పుష్పలత నరేందర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను,మండల పార్టీ నాయకులు రాజం సారంగం, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్, బీసీ సెల్ నాయకులు నామోజు కృష్ణ, కట్రోజు బిక్షపతి, వేలుబెల్లి ఉపసర్పంచ్ ఉల్లెంగుల సురేష్, నాయకులు రాజం సాంబయ్య, చెన్నూరి మహేందర్, పాష, సోలం వెంకన్న, దేవర శ్యామ్, జాడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : పేద ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలో గల వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ నెల్లికుదురు మండలాధ్యక్షులు బైర్ అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుజ్జునూరు బాబురావు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు చిర్రగోని సారయ్య, ఇనుగుర్తి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు దేవులపల్లి వెంకన్న, నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్, ముప్పారం గ్రామ పార్టీ అధ్యక్షులు కామినేని సురేష్, మీట్య తండా అధ్యక్షులు శంకర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఓ రై కవిత, కిసాన్‌సెల్ అధ్యక్షులు నదునూరు ప్రశాంత్, యువ నాయకులు కొట్టం చరణ్ రెడ్డి, గండు అజయ్, జగన్, ఎన్ఎస్‌యుఐ నాయకులు నాగేల్లి సుధీర్, అయ్యగారిపెల్లి ఉపసర్పంచ్ వెంకన్న, మండల నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ బైరు శ్రీనివాస్ గౌడ్, కొంతం రాములు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.

నరసింహులపేట : మండలంలోని వంతడుపుల గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలువాల మధు గ్రామ పార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి హయాంలో విద్యా వైద్యం అనేక రకాలుగా అభివృద్ధి చెందిందని పేదోడికి వైద్యం అందించిన ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కిందని కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి నేటికి తెలంగాణలో కనపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగన్న, ఉపేందర్, మల్లేష్, విలేందర్, రమేష్, రామ చారి, హరికృష్ణ, మున్న గౌడ్, బుచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుండెంగా గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నూనావత్ రమేష్ నాయక్, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు యాకుబ్ పాషా, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, మండల నాయకులు కందిగ కృష్ణ, శంకర్, చీకటి శ్రీను, గూడూరు వార్డు సభ్యులు రాసమల్ల యాకయ్య, రాసమళ్ళ రాములు, తంగెళ్ళపెల్లి కృష్ణ, రామచంద్రు, అజ్మీరా మాలు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గంధంపల్లి-కొత్తపేటలో మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్లమూడి సురేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు పక్ష పాతిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు చేసిన మహానుభావుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట గ్రామశాఖ అధ్యక్షులు కారుబోతుల రామూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోగినేని సీతారామయ్య, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, సింగారం గ్రామశాఖ అధ్యక్షులు గంగావత్ రవి, సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీగల వెంకటయ్య, నాయకులు సందీప్, రామకోటి, లింగయ్య, సీత్యా నాయక్, శంకర్, ఈసం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఘనంగా నిర్వహించినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. నెల్లికుదురు మండలంలో స్థానిక విశ్రాంతి భవనంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సలుగు పూర్ణచంద్ర, మైనార్టీ మండల నాయకులు ఎండి మౌలానా, వీరన్న నాయక్, సీనియర్ నాయకులు ఆకుల కొమురయ్య, ఆకుల నరసయ్య, పయ్యావుల బిక్షం, కొక్కు జగ్జీవన్, గుగులోతు రాము, కిషన్, మైబు తదితరులు పాల్గొన్నారు.

గార్ల : దేశంలోనే ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి జనం గుండెల్లో వైఎస్ఆర్ చిరస్మరణీయుడుగా నిలిచారని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యం రాము గౌడ్, చిలకబాబు, జె.శ్రీనివాస్, పద్వినాయక్, యం. వినోద, ఎ.గంగా, బి.సురేష్, వశ్యా, పాల్గొన్నారు.







సీతంపేటలో ఎంపిటీసి నాగమణి అధ్వర్యంలో

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను ఇల్లందు నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ నాయకురాలు, ఎంపిటీసి గుండె బోయిన నాగమణి అధ్వర్యంలో సీతంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ చౌరస్తాలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎనలేని సేవలు చేసిన మాజీ సియం వైఎస్ఆర్ ఆశయ సాధనకు కోరకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు షంషాద్ బేగం, వీర్యానాయక్,మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జేమ్స్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

తెలంగాణ రైతు-కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సైదులు



నవతెలంగాణ-బయ్యారం

దోపిడీ, పీడన, అణిచి వేతలకు వ్యతిరేకంగా విప్లవ ప్రతిఘటనోద్యమంలో తుదిశ్వాస వరకు పోరాడి అసువులు బాసిన సీపీఐ(ఎంఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ కార్యదర్శి, ఇఫ్టూ జాతీయ కన్వీనర్ కదిరికోట జేమ్స్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె.సైదులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ ఈ నెల 1 నుండి 6 వరకు కే. జేమ్స్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లాల వారిగా సభలు, సమావేశాలు నిర్వహించడని ఇచ్చిన పిలుపులో బాగంగానే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జేమ్స్‌కు ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జాతీయ కన్వీనర్, పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి హాజరయ్యి ప్రసంగించారు. కేంద్రంలో బీజేపీ నరేంద్రమోదీ, రెండు తెలుగు రాష్ట్రాలలో జగన్, కేసీఆర్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొందని గుర్తు చేశారు. ప్రజల మౌళిక సమస్యలను పరిష్కరించకుండా కుల, మత, ప్రాంతం లాంటి చర్యలతో విద్వేష రాజకీయాలకు తెర లేపారన్నారు. ప్రస్తుతం దేశంలో మనువాద పాలకులు అనుసరిస్తున్న రెచ్చగొట్టే విధానాలు దళిత, భహుజన, ముస్లిం, క్రిష్టియన్ ఇతర మైనారిటీ వర్గాల ప్రజలపై, మహిళలపై, ఆదివాసిల పై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలతో అట్టుడికి పోతున్నదని తెలియజేశారు. బడా కార్పొరేట్ శక్తులకు దోపిడీ దళారీ పాలకవర్గం దేశాన్ని దోచిపెడుతున్నాయని ఆగ్రహించారు. తక్షణ కర్తవ్యంగా దేశంలో మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడే శక్తులతో కలిసి సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. వివిధ విప్లవ సంస్థలు విప్లవోద్యమానికి తీవ్ర నష్టాలకు గురిచేశాయని గుర్తు చేస్తూనే బలమైన ప్రజా ఉద్యమాలకు, వర్గపోరాటాలకు విప్లవకారులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికిప్పుడు అది సాధ్యం కాకపోతే కనీస అవగాహన ప్రాతిపదికన కలిసి ఉమ్మడి కార్యచరణకు పూనుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీఓడబ్ల్యూ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ఆందోళన పోరాటాల్లో పాల్గొనండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న



నవతెలంగాణ-బయ్యారం

సెప్టెంబర్ 1 నుండి 7 తేదీ వరకు దేశ వ్యాప్తంగ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) నిర్ణయించిందని సీపీఐ(ఎం) మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరు మధు తెలిపారు. శనివారం స్థానిక వేజేళ్ళ సైదులు రావు భవనంలో మండల కమిటీ సమావేశం నిడికొండ చంటి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా నిత్యవసర ధరలను పెంచుతుందని వారు విమర్శించారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్పొరేట్ వ్యాపార వర్గానికి మేలు చేసే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం పాలన సాగుతుందని తెలిపారు. దీని వల్ల ప్రజల మధ్య వైరుధ్యాలు తారా స్థాయికి పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సైతం ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజా సమస్య పరిష్కారంలో చొరవ చూపడం లేదని విమర్శించారు. సంక్షేమ పథకాల పేరు ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజల దైనందిన దీర్ఘ కాలిక సమస్య పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలో విఫలమైందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 1 నుండి 7వ తేదీ వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ సీపీఐ(ఎం) దేశవ్యాప్త పోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బల్లెం ఆనందరావు, తుడుసు యాదగిరి, జుజ్జూరు శీను, మోహన్, వెంకన్న, కడారి విజయ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన కళాశాల నూతన ప్రిన్సిపాల్

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ఏ.శ్రీనివాస్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మలక్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తించి పదోన్నతి పై ప్రిన్సిపాల్‌గా నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చానని అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఈ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా విద్యార్థులకు సంబంధించిన విద్యపై క్రమశిక్షణపై ప్రత్యేక చొరవ చూపుతానన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్‌ను ఆ కళాశాల అధ్యాపకులు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం టిజిఎల్ఏ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏ సుధాకర్ మరియు సంఘ నాయకులు కె. సతీష్, డి. శ్రీనివాస్., ఎల్. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి సహాయం ఏది? : కొత్తపల్లి రవి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గత 20 రోజుల క్రితం భారీ వర్షాలతో వాగులు వంకలకు ఇరువైపులా పంటలు కోతకు గురి అయ్యి నష్టపోయిన రైతులకు సహాయం ఏది అని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఆవుల కట్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో ఆకేరు, మున్నేరు, పాకాలలతోపాటు చిన్నచిన్న వాగులు వంకల ఇరువైపులా సుమారు వేయకరాలలో ఇసుక మేటలు పెట్టి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. వరి, పత్తి, మొక్కజొన్న తదితర కూరగాయలు పండ్ల తోటలకు లక్షల రూపాయల పెట్టుబడి పెట్టిన రైతు దీనంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురు చూస్తుంటే కనీసం సర్వే కూడా చేయకపోవడం రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత లేదా అని ఆయన ప్రశ్నించారు. రైతుబంధు మాత్రమే కాకుండా రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు ఎదురవుతున్న అనేక రకాల సమస్యలను పరిష్కరించాలని రవి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హడావిడి తప్ప ప్రజా సమస్యలు గాలికి వదిలారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి కే.భాస్కర్ రెడ్డి, నాయకులు కందాల రంగయ్య, జానకి రాములు, నేరేళ్ల బలరాంలి తదితరులు పాల్గొన్నారు.





ప్రజలు ఆరోగ్యం పై... శ్రద్ధ వహించాలి

చర్లపాలెం సర్పంచ్ నాగలక్ష్మి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రజలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని చర్లపాలెం సర్పంచ్ సట్ల నాగలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని చర్లపాలెం గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు ఆరోగ్య శిబిరంలో మహిళల ఆరోగ్య సమస్యలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఉరుకులు పరుగుల జీవితంలో ప్రజలు ఆరోగ్యం పై దృష్టి సారించడం లేదని, శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నిఖత్, సిబ్బంది స్వరాజ్యం, కృష్ణవేణి, సుభాష్, మోయిన్ పాషా, రాజేష్, సెంటర్ మేనేజర్ యెల్లు రమ, మండల కోఆర్డినేటర్ మద్దెల రమ ప్రతినిధులు శైలజ, శోభ పాల్గొన్నారు.

ఓటర్ల దరఖాస్తులను స్వీకరించిన వెంటనే ఆన్లైన్ చేయాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు పొందడం కోసం సమర్పించిన దరఖాస్తులను వెంటనే యాప్‌లో ఆన్లైన్ చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఓటుహక్కు దరఖాస్తుల స్వీకరణ కొరకు మున్సిపల్ పరిధిలోని బేథోల్ మండల పరిషత్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కొరకు స్వీకరిస్తున్న దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ చేయాలన్నారు.18 సంవత్సరంల ఓటర్లు, దివ్యాంగుల ఓటర్లు, మతుల ఓటర్లు, 80 సంవత్సరములు దాటిన ఓటర్లపై ప్రధానంగా దష్టి పెట్టాలన్నారు.వచ్చిన ప్రతి ఒక్కరితో ఓటు హక్కు ఉన్నదా లేదా ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని తెలియజెప్పాలన్నారు. దరఖాస్తు ఫారంలో స్వీకరించడంతోనే ఈ యాప్‌లో నమోదు చేయాలని, జాప్యం చేయరాదన్నారు. ఇంటింటికి సర్వే చేపట్టాలన్నారు వారంలోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.దివ్యాంగుల ఓటర్లు మార్కింగ్ చేయాలని, నిర్ధారణ చేసుకునేందుకు దివ్యాంగుల పెన్షనర్ల నివేదిక పరిశీలించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓటర్లు అదే పోలింగ్ కేంద్రానికి 2కి.మీ.పరిధిలోపు ఉండాలన్నారు.ఓటు హక్కు నమోదు కాకుండా ఎవరూ ఉండరాదని పోలింగ్ కేంద్రం వారీగా ఇంటింటికి వెళ్లి పరిశీలించుకోవాలన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ ఇమ్మనియేల్, రెవెన్యూ సిబ్బంది అంగన్ వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

సదరం క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈనెల6,13,20,27 తేదీల్లో సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. శారీరక లోపం, కంటి సంబంధిత, మానసిక రుగ్మత, వినికిడి లోపం ఉన్నవారికి వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, సదరం సర్టిఫికెట్లు జారీ చేస్తారని తెలిపారు. కొత్త సదరం సర్టిఫికెట్, కాలపరిమితి ముగిసిన వారు మీ సేవాలో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

అర్హులందరికీ పోడు భూముల పట్టాలు అందజేయాలి

కలెక్టర్‌కు జెడ్పీచైర్మన్‌ల వినతి



నవతెలంగాణ-మల్హర్‌రావు/మహదేవ్‌పూర్/మహాముత్తారం

గిరిజన ప్రాంతమైన భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అర్హులైన వారందరికీ పోడు భూముల పట్టాలు అందించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల జెడ్పీ చైర్మన్లు పుట్ట మధూకర్, జక్కు శ్రీహర్షినిరాకేష్ లు కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసిన వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మంథని నియోజకవర్గానికి చెందిన మండలాల్లో ఇప్పటికే పోడు భూముల పట్టాల పంపిణీ చేయడం జరిగిందని, అందులో కొంతమంది మిగిలిపోయారని వారు కలెక్టర్ దష్టికి తీసుకెళ్లమన్నారు. మిగిలిన వారందరితో పాటు అర్హులను గుర్తించి పోడు భూముల పట్టాలు అందించాలని కలెక్టర్ ను కోరినట్లుగా చెప్పారు.

ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం



నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్ భూపాలపల్లి చిట్యాల మండలం కేంద్రంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గ ఏర్పాటును పురస్కరించుకొని శనివారం మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, వైస్ చైర్మన్ కూర మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు మరెళ్ళ దేవేందర్‌రెడ్డి, దామెర రాజు, చిలుముల వసంత, ఎండీ హైమత్ బాలునాయక్, భానుచందర్, వినయ్‌లను జెడ్పీటీసీ గొర్రె సాగర్ పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నూతన పాలక వర్గానికి, శుభాకాంక్షలు తెలియజేశారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చి మార్కెట్ నడపాలని కోరారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీటీడీవో కార్యాలయాన్ని మహదేవ్‌పూర్‌కు కేటాయించండి

మంత్రి సత్యవతి రాథోడ్ వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

డీటీడీవో కార్యాలయాన్ని మహదేవ్‌పూర్ లో కేటాయించి స్థానిక గిరిజనులకి అందుబాటులో ఉండేలా శాశ్వత కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దంపతులు జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌లు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌ను హైదరాబాదలోని ఆమె చాంబర్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో మా ఆఫీసు ములుగు జిల్లాలోని ఎటునాగారం మండల కేంద్రంలో ఉండగా, స్థానిక మండలాల గిరిజనులు సమస్యలను తెలపడానికి వెళ్లాలంటే సుమారు 250 కిలోమీటర్ల దూరంతో గిరిజన రైతులు అవస్థలు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గిరిజనుల సంక్షేమం దృష్ట్యా సత్వరమే సమస్యను పరిష్కరించి మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో డీటీడీవో ఆఫీస్‌ను ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి బాసటగా నిలువాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి చెల్పూర్ ఎంపీటీసీ విరాళం



నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి మంజూర్‌నగర్‌లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి-జ్యోతిలు లోక కల్యాణం కోసం నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణంలో చెల్పూర్ రెండవ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధూకర్ రూ.51వేల 116 లను శనివారం అందించారు. ఈమేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులమీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. దైవకార్యంలో అందరూ భాగస్వామ్యులు కావాలని, సెప్టెంబర్ 5,6,7,8 తేదీలలో ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సీసీ రోడ్డు నిర్మాణంలో వాటా ఇవ్వలేదు: ఎంపీటీసీ నాగరాణి

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొండంపేట గ్రామ ంలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో తన భర్త ఏనుగు లక్ష్మీ నారాయణకు సంబంధించిన వాటా ఇవ్వలేదని ఎంపీటీసీ సభ్యురాలు ఏనుగు నాగరాణి ఆరోపించారు.శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎన్‌ఆర్‌ఐఈజీఎస్) పథకం ద్వారా రూ.10 లక్షలు సీసీ రోడ్డు మంజూరైనట్లుగా తెలిపారు. ఈ సీసీ రోడ్డు ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి ఎస్సీ కాలని చర్చి వరకు 200 మీటర్లు వేసే క్రమంలో తన భర్త లక్ష్మీ నారాయణ (వర్క్ కమిటీ ఛైర్మన్), వార్డు సభ్యుడు యాదండ్ల గట్టయ్య ఇద్దరు కలిసి రూ.8.75 లక్షల సీసీ రోడ్డు అభివద్ధి పనులు చేసినట్లుగా చెప్పారు.అయితే పనుల్లో వాటా ఇచ్చిన వార్డు సభ్యుడు బిల్లులో వాటా ఇవ్వకుండా స్థానిక సర్పంచ్, కార్యదర్శి సహ కారంతో మొత్తము బిల్లులు ఒక్కడే స్వాహా చేసినట్లుగా ఆరోపించారు.తన వాటా తనకు ఇవ్వాలని తన భర్త ఎంత ప్రాధేయ పడిన ఫలితం లేకపోవడంతో రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లుగా వాపోయింది. ఫిర్యాదుతో జిల్లా డీపీఓ, డీఎల్‌పీఓ విచారణ చేపట్టి ఎవరి వాటా వాళ్ళు తీసుకోవాలని సూచించినా నేటికి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని మంత్రి ఎర్రబెల్లికి వినతి

నవతెలంగాణ-మహదేవపూర్



జనగామ జిల్లా పాలకుర్తిలో పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును గ్రామపంచాయతీల్లో తాత్కలికంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు శనివారం కలిసి తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబడిన 6564.నూతన గ్రామ పంచాయతీలకు ఫీల్డ్‌అసిస్టెంట్‌లను నియమించాలని కోరుతూ ఫీల్డ్‌అసిస్టెంటు మంత్రి ఎర్రబెల్లికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. సీఎం కెసిఆర్ దృష్టిలో ఉంది త్వరలో ఈసమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల, జయశంకర్, మహబూబాబాద్, వరంగల్ ములుగు జిల్లాల నూతన గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లు సుమన్, సమ్మయ్య, శ్రీనివాస్, సురేష్ రాథోడ్, రాజ్‌కుమార్, రాకేష్ శ్రీనివాస్, వీరన్న, విజయ, శ్రీనివాస్ రాథోడ్, జామిలాల్, సరిత, విజేందర్, 100 మంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ములుగు

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 9 న శనివారం జాతీయ లోక్ అదాలత్ ను ములుగు జిల్లా కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పివిపి లలితా శివజ్యోతి, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి మాధవి తెలిపారు. శనివారం జిల్లా న్యాయస్థానం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కక్షిదారులు తమ పీలును బట్టి తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లను విజయవంతం చేయడంలో ములుగు జిల్లా పోలీస్ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయవాదుల పాత్ర, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అనిర్వచనీయమని లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయం కు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా వారు తెలిపారు.



అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీని ఆదరించండి: ఎమ్మెల్యే గండ్ర





రూ.2కోట్ల 5 లక్షలతో మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపించేందుకు అంచలంచెలుగా ముందు కెళ్తూ ప్రతి రంగాన్ని అభివృద్ధి పరుస్తూ గ్రామాలు పల్లె సీమలు పట్టుకొమ్మలుగా తయారు చేస్తూ రైతు లేనిదే రాజ్యం లేదని సూత్రానికి తగ్గట్టుగా అభివృద్ధి పరుస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ పాలక మండలి ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పాల్గొని నూతన చైర్మన్‌గా కోడారి రమేష్, వైస్ చైర్మన్. డైరె క్టర్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రూ.2 కోట్ల 5లక్షలతో మార్కెట్ యార్డులో నూతన కార్యాలయం, మార్కెట్ యార్డ్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, మార్కెట్ యార్డ్ లోపల అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేశారు. నూతన పాలక వర్గానికి ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ పరకాల మార్కెట్ లో సబ్ యార్డ్ ఉన్న చిట్యాల ప్రత్యేక వ్యవ సాయ మార్కెట్‌గా ఏర్పాటు చేసిన ఘనత ఎమ్మెల్యే దేనని గండ్ర జ్యోతి తెలిపారు. రెండు మార్కెట్లను ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ స్పీడ్‌ని తగ్గించాలని ప్రతిపక్ష పార్టీలు కుయుక్తులు పడుతున్నాయి. బీజేపీ నాయ కత్వానికి ఓటమి భయం పుట్టింది. జమిలి పేరుతో కొత్త మాటలకు తెర లేపింది. 10ఏళ్ల అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ దేశానికి చేసిన మేలు ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. రైతులకు, విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు చేసిన పనులు ఏంటో చెప్పాలి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్తు లేదు, రుణ మాఫీ లేదు, రూ.2016 పెన్షన్ లేదు, రైతు బంధు, రైతు భీమా లేదు. ఎవరెన్ని కుట్రలు చేసినా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. ఏకకాలంలో రూ.20వేల కోట్లతో రుణమాఫీ చేసిన కేసీఆర్, గృహలక్ష్మి పథకం ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. దళిత బంధు పథకం ప్రవేశపెట్టి దళిత కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వమని, . కుల వృత్తులు చేసుకునే బీసి బిడ్డలను ఆదుకోవాలని వారికి ఆర్థిక సహాయం రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తూ బిసి బంధు పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 115 నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించిన క్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా నన్ను ప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలు గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమన్నారు ఈకార్యక్రమంలో చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-ములుగు



జిల్లాలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఓటర్ నమోదు ప్రత్యేక క్యాంపేయిన్ లో భాగంగా శనివారం వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రం 9, 10, 11 లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బీఎల్‌ఓలు వారి పోలింగ్ కేంద్రం పరిధిలో అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయిన వారి వద్దకే వెళ్లి ఫామ్-6 ద్వారా ఓటరుగా నమోదు చేయాలన్నారు. చనిపోయిన ఓటర్లు గాని ఉన్నట్లయితే వారి మరణ ధృవీకరణ పత్రం లేదా వారు మరణించినట్లుగా ఫామ్-7 లో నమోదు చేసి ధృవీకరించి పంపించాలని తెలిపారు. ఒకే ఇంటి నెంబర్‌పై ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లయితే స్వయంగా వెళ్లి పరిశీలించాలని, ఫోటో కరెక్షన్, డబల్ ఎంట్రీ, ఇతర పొరపాట్లు లేకుండా సరి చేయాలని తెలిపారు. జాబితాలో మార్పులు, చేర్పులకు మరో అవకాశం లేనందున ఈ క్యాంపే యిన్ ల ద్వారా పోలింగ్ బూత్ పరిధిలోని అర్హులైన ప్రతి ఓటరు వివరాలు పక్కాగా ఉండేలా చూడాలన్నారు. అనం తరం బీఎల్‌ఓ కిట్ లను పరిశీలించి, పోలింగ్ బూత్‌లలో జాబితాను అతికించాలని ఆదే శించారు. ఎన్నికల విధులలో ఎవరు నిర్లక్ష్యం వహిం చరాదని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవ హరించే ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం వెంకటా పూర్ తాహ సిల్దార్ కార్యాలయం లో ఓటరు జాబి తాను పరి శీలించారు. ఈ కార్యక్రమంలో వెంక టాపూర్ తహ సీల్దార్ ఖాజా మోహినొద్దిన్, డిటి కిషోర్, బీఎల్‌ఓ సూపర్వైజర్స్, బీఎల్‌ఓలు తది తరులు పాల్గొన్నారు.

మేడారం జాతర అభివృద్ధి పనులపై దేవాదాయ శాఖాధికారుల సమీక్ష



మేడారంలో వనదేవతలకు మొక్కులు

నవతెలంగాణ-తాడ్వాయి

వచ్చే సంవత్సరం 2024 ఫిబ్రవరి 21 నుండి 24 వరకు మేడారం మహా జాతర సందర్భంగా ఎండోమెంట్ శాఖ ద్వారా జరుగు అభివృద్ధి పనులపై శనివారం ఎండోమెంట్ శాఖ అధికారులు వల్లి నాయగమ స్థపతి, దేవదాయ శాఖ పర్యవేక్ష ఇంజనీర్ మల్లికార్జున్‌రెడ్డి, ఉప కమిషనర్ దేవదాయ శాఖ వరంగల్ జోన్ టి శ్రీకాంత రావు, సునీత సహాయ కమిషనర్, రమేష్ ఉప కార్యనిర్వహణ ఇంజనీర్‌లు స్థానిక ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు లతో కలిసి మేడారాన్ని సందర్శించి పరిశీలించారు. ములుగు జిల్లా కలెక్టర్ దేవదాయ శాఖకు 3 ఎకరాల, 14 గంటల స్థలాన్ని (భూమిని) కేటాయించారు. ఇట్టి భూమిని దేవదాయ శాఖ అధికారులు, దేవదాయ శాఖ ఇంజనీర్లు ఆస్థలంలో ఎండోమెంట్ గెస్ట్‌హౌస్, క్యూలైన్లు, సమ్మక్క-సారలమ్మ ఆలయాల వద్ద మరమ్మత్తుల గురించి చర్చించారు. ఏఏ నిర్మాణాలు నిర్మించాలి వచ్చే మహా జాతరకు సౌకర్యాల గురించి, తదితర అంశాలపై చర్చించారు. మొదట దేవదాయ శాఖ అధికారులు సమ్మక్క సారలమ్మ వనదేవతలకు మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు డోలు వాయిద్యాలతో, ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం 2024 ఫిబ్రవరి వచ్చు మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వనదేవతలను దర్శించుకుని, ప్రశాంతంగా ఎవరి ఇండ్లకు వారు వెళ్ళొచ్చని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దమైన జగ్గారావు, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య, కిరణ్, మునేంధర్, సూపరింటెండ్ క్రాంతి, రాజేశ్వర్, రమాదేవి, మధు, వీరన్న, బాలకిషన్, రఘుపతి, జగదీశ్వర్ పూజారులు, ఎండోమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

పీసా చట్టాన్ని బలోపేతం చేస్తాం: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

నవతెలంగాణ-ములుగు



తెలంగాణ రాష్ట్రంలో 5వ షెడ్యూల్డ్ ప్రాతంలో అమలులో ఉన్న పీసా చట్టాన్ని బలోపేతం చేస్తామని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపెల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం హన్మకొండలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పీసా కమిటీలతో సమావేశం కొమురం ప్రభాకర్ సభాధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా వినోద్ కుమార్ హాజరై ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామ సభలకు పూర్తి అధికారాలు ఉన్నాయని, గ్రామ సభల ద్వారానే ఆదివాసీ, గిరిజనులకు అభివృద్ధి మరింత చేరువుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిన్న చిన్న గుడాలను, తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి స్వయం నిర్ణయ అధికారం కలిపించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 ఏజెన్సీ జిల్లాలో 9 మంది పీసా జిల్లా సమన్వయ కర్తలను, మండల సమన్వయ కర్తలు 1278 ఏజెన్సీ గ్రామ పంచాయతీలలో మోబిలైజర్లను, ఒక రాష్ట్ర సమన్వయ కర్తను నియమించే విధంగా పంచాయతీ రాజ్ శాఖామంత్రి, అధికారులతో సమావేశం నిర్వహించి వీరికి గౌరవ వేతనాన్ని పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజనాభివృద్ధికి ఐటిడిఏలను బలోపేతం చేసేందుకు సంబంధిత గిరిజన మంత్రి అధికారులతో సమీక్షించి ఐటిడిఏలకు నిధులు విడుదల చేసి గిరిజనుల అభివృద్ధికి తోడ్పడతానన్నారు. పోడు భూముల్లో పండ్ల తోటలు లాంటి లాభదాయక మైన పంటలు సాగు చేసుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణకు, ఏటూరునాగారం ఉట్నూర్ పీసా కోఆర్డినేటర్లకు సూచించారు. అవసరమైతే పండ్ల తోటల పెంపకానికి జమ్మూకాశ్మీర్ లాంటి ప్రాంతాలకు టూర్ ప్రోగ్రాం తన బడ్జెట్ నుండి కేటాయిస్తానన్నారు. సమావేశం అనంతరం పోడు భూములకు పట్టాలు ఇప్పించినదుకు సీఎం కేసీఆర్‌కు కతజ్ఞతలు తెలియజేస్తూ వినోద్ కుమార్‌ను అన్ని ఐటిడిఎ ప్రాంతాల నుండి వచ్చిన ఆదివాసీ గిరిజనులు సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఎల్ఏ శంకర్‌నాయక్, ప్రొపెసర్ ఈసం నారాయణ, ఇండ్ల నాగేశ్వరరావు కెయు, కొమురం ప్రభాకర్, ఆర్క వసంతరావు, అగబోయిన రవి, సమ్మయ్య, ఇర్ప రాజు, ఇండ్ల సమ్మయ్య, జోగ నరేంద్ర, ఇర్ప వెంకట్, ఈక సురేందర్, గట్టి సత్యం, దేవనాయక్, రామన్ననాయక్, నునావత్ నరేందర్, 100 మంది మోబిలైజర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-ములుగు

ములుగు, రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు పచ్చజెండా ఊపిన తెలంగాణ ప్రభుత్వం అందుకు సంబంధించి శుక్రవారం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ప్రక్రియ అంతా పారదర్శకంగా నిర్వహించేందుకు వెబ్ కౌన్సిలింగ్ విధానంలో చేపట్టేందుకు పూనుకుంది. బదిలీలకు సంబంధించి ప్రభుత్వం, విద్యాశాఖ పూర్తిస్థాయిలో కసరత్తు చేసి ఆన్‌లైన్ విధానంలో పర్యవేక్షణ చేయనుంది. కోర్టు సూచనల మేరకు విద్యాశాఖ ప్రక్రియను చేపట్టనున్నది.

షెడ్యూల్‌ఇలా..

ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన షెడ్యూల్‌ను వెలువరించారు. అంతా ఆన్‌లైన్ విధానంలో జరుగుతుండగా ఈనెల 3 నుం చి 5వ తేదీ వరకు బదిలీలకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలి. గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన సీనియార్టీ జాబితాను విడుదల చేయాలి. పాఠశాలవారీగా ఖాళీల జాబితా వెలువరించాలి. దీంతోపాటు ఇదే తేదీల్లో దరఖాస్తు చేసిన ఆన్‌లైన్ కాపీలను ప్రింట్ అవుట్ తీసి వాటికి సర్టిఫికెట్లు జతపరిచి సం బంధిత ఎంఈవో, డీఈవోలకు అందజేయాలి.

సిద్ధంగా ఉన్నాం :విద్యాశాఖ అధికారి పాణిని

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బదిలీలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తాం. వివరాలన్నీ ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించాం. పరిశీలనతో సైతం అన్ని అంశాలపై దృష్టి సారిస్తాం. పదోన్నతులకు అర్హులైన జాబితా, ఖాళీల జాబితాను ఎంఈవోల నుంచి సేకరిస్తున్నాం. ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు.

కన్నాయిగూడెంకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు

మంత్రి సబితాఇంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ/ములుగు



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలానికి నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి శని వారం ఉత్తర్వులను జారీ చేశారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్ ఆపై ఉన్నత చదువులు చదువు కోవడానికి ఏటూరునాగారం మండ లంలోని జూనియర్ కళాశాలకు ప్రతి నిత్యం ప్రైవేట్ వాహనాలు , బస్సులలో వచ్చేవారు. విద్యార్థుల కష్టాలను గుర్తించిన ఎమ్మెల్యే సీతక్క గత అసెంబ్లీ సమావేశాల్లో కన్నాయిగూడెం మండలానికి నూతన జూనియర్ కళాశాల మంజూరు చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించి విద్యార్థులు పడుతున్న కష్టాలను తెలిపారు. ఈవిషయంపై స్పందించిన మంత్రి రెండు ఎకరాల స్థలంలో నూతన హంగులతో కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ కళాశాలకు సంబంధించిన ఫర్నిచర్, లైబ్రరీ పుస్తకాలు, ల్యాబ్ పరికరాలను సమకూరుస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొ న్నారు. పనుల ప్రారంభానికి విద్యాశాఖ కమిషనర్‌కు జిల్లా అధికారులకు మంత్రి ఆదేశాలు పంపించడమైనది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సీతక్క తో పాటు అమండలం ఎంపీపీ జనగాం సమ్మక్క, జెడ్పీటీసీ చందు, కో ఆప్షన్ సభ్యులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇన్‌ఛార్జ్ జాడి రాంబాబు, వైస్ ఎంపీపీ బొల్లే భాస్కర్, ఎంపీటీసీ చిట్యాల శైలజ, అరుణ్ మండల యూత్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ షాక్ తగిలి దళిత రైతు మృతి

నవతెలంగాణ-తాడ్వాయి



విద్యుత్ షాక్‌తో ఓ దళిత రైతు మృతిచెందిన ఘటన తాడ్వాయి మండల పరిధిలోని నర్సాపూర్(పిఏ) గ్రామంలోని ఎస్సీకాలనీలో శనివారం చోటు చేసుకుంది. వివ రాల్లోకి వెళితే.. ములుగు జిల్లా తాడ్వాయి మండలం నర్సాపూర్(పిఏ) గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన సునారికాని సారయ్య (45) అనే దళిత రైతు వర్షాలు లేక వరి నారు మడి ఎండిపోతుడడంతో నీరు పెట్టడానికి కట్టు వాగు వద్ద ఉన్న పొలం వద్దకు, తన చిన్న కొడుకు వెంకటేశ్వర్లుతో కలిసి ఇద్దరూ వెళ్లారు. నర్సాపూర్ కట్టు వాగులో ఉన్న మోటారు వద్దకు చేరుకొని పైపులైన్లు సరిచేసుకొని తిరిగి ఇద్దరూ ఇంటికి వచ్చారు. చిన్న కొడుకు వెంకటేశ్వర్లు ఎడ్లను మేపడానికి అడవికి వెళ్ళాడు. తండ్రి (మృతుడు) సారయ్య ఒక్కడే సుమారు రెండు గంటల ప్రాంతంలో రెండు కరెంటు ఫీజులు కొనుక్కొని మోటార్ వద్ద కు వెళ్లి, పేడ కలిపిన నీటిని మోటర్ లో పోయడానికి వెళ్లాడు. అదే క్రమంలో దురదృష్టవశాత్తు మోటరు బాడికి ఎర్త్ అయి కరెంటు రావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఈవిషయం ఎవరు గమనించలేదు. సాయంత్రం కొడుకు వెంకటేశ్వర్లు తండ్రి ఎటు పోయిండని, అటు ఇటు ఊర్లోకి తిరిగి మోటర్ వద్దకు వెళ్లి చూశాడు. అది చూసిన చిన్న కుమారుడు వెంకటేష్ బోరున విలపించి, వారి బంధువులకు వారి చిన్నమ్మకు, కుటుంబసభ్యులకు సమాచారం అందించాడు. దీంతో దళిత కాలనీ శోకసముద్రంలో మునిగిపోయింది. పంచినామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏటూర్ నాగారం ఏరియా ఆస్పత్రికి తరలించారు. స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ వారి చిన్న భార్య ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా సారయ్య పెద్ద భార్య గత 20 సంవత్సరాల క్రితం వ్యవసాయ పనుల నిర్వహిస్తుండగా తేలు కరిసి మతి చెందింది. మతుడు సారయ్య ఎల్లమ్మ ను రెండో వివాహం చేసుకొని సహజీవనం సాగిస్తున్నాడు. వ్యవసాయం వత్తి చేసుకుంటూ ఆ పనుల్లోనే భార్య మంగమ్మ(పెద్ద భార్య), గతంలో మతి చెందడం, సారయ్య మోటార్ వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెందడం, ఇద్దరు మృతి చెందడంతో కాలనీవాసులు, బంధువులు శోకసముద్రంలో మునిగిపోయారు. మతుడు సారయ్య చిన్న భార్య ఎల్లమ్మకు, ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు. సారయ్య ది పేద దళిత కుటుంబం కాబట్టి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వివిధ దళిత సంఘాలు, గ్రామస్తులు కోరుతున్నారు.

షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు భద్రత భరోసా: ఎస్పీ



నవతెలంగాణ-భూపాలపల్లి

షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా, కల్పిస్తున్నామని, విద్యా సంస్థలు, రద్దీ ప్రదేశాల్లో షీటీమ్స్ తో నిరంతరం నిఘా ఉంటుందని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్లా కరుణాకర్ తెలిపారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు జరిగితే ఫిర్యాదు సంబంధిత పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించడంతో పాటు, ఆగస్ట్ నెలలో షి టీమ్ పోలీసులకు అందిన 6 ఫిర్యాదుల వివరాలను వెల్లడించారు. 06 పిర్యాదుల్లో ఒకటి - ఎఫ్ఐఆర్ కాగా, 02- ఈ పెట్టి కేసులు నమోదుతో పాటు, ముగ్గురు ఆకతాయులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్లలో విద్యార్థిని విద్యార్థులకు షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలు, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి వివరిస్తూ, నిత్యం అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. చదివే విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా విద్యకు దగ్గరగా ఉండి తమ లక్ష్యాలను చేరుకోవాలని, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, మహిళలు, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వేధింపుల గురయ్యే మహిళలు, విద్యార్థినిలు వెంటనే డయల్100 లేదా , జిల్లా షీ టీమ్ నెంబర్ 8712658162 కు పిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రామోజు రమేష్, సిడబ్ల్యుసి చైర్మన్ అనిల్ చందర్ రావు, ఇన్స్‌పెక్టర్ అజయ్, డిపిఓ ఏవో ఫర్హానా, డిపిఓ సూపరింటెండెట్ సోఫియా సుల్తానా, ఎస్ఐలు సంధ్యారాణి, శ్రీలత, సఖి సిఏ గాయత్రి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల సెంటర్‌కు అంబేద్కర్ సెంటర్‌గా నామకరణం

నవతెలంగాణ-చిట్యాల



జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశానుసారంగా చిట్యాల మండల కేం ద్రంలో చిట్యాల సెంటర్ గా పిలువబడిన పేరును అంబేద్కర్ సెంటర్ అని నామకరణ బోర్డును శనివారం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి గొర్రె సాగర్, ఎంపీపీ దావూ వినోద వీరారెడ్డి, ఎంపీటీసీ కటుకూరి పద్మనరేందం, చిట్యాల గ్రామ సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచందర్‌రావు, పాలకవర్గం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలోని సాధికారత మండల సమైక్య కార్యాలయం ముందు సీఎం కేసీఆర్ మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు పాలాభిషేక కార్యక్రమానికి కేసముద్రం మండల పరిషత్ చైర్మన్ ఓలం చంద్రమోహన్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి ఐకెపి వివోఎల మండల అధ్యక్షురాలు తీగల సునిత హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాల వారికి తగిన సమయం వచ్చినప్పుడు సమన్యాయం చేస్తారని అన్నారు. సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎనిమిది వేల రూపాయల వేతనం పెంచడంతో సంతోషంగా ఉందన్నారు. వివోఏలు సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కేసముద్రం మండల ఐకెపి కోఆర్డినేటర్ రాజీర్, సిసి వెంకటనారాయణ, వెంకటరమణ, శ్రీనివాస్, పరశురాం, ఐకెపి వివో ఎలా కార్యదర్శి మేడి లక్ష్మి కోశాధికారి సాంబయ్య ఉపాధ్యక్షులు చాగంటి శ్రీనివాస్,సాగర్, రమేష్,సంధ్య, రాంమూర్తి గోవర్ధన్, నెహ్రు నాయక్, వెంకన్న, రవి, మహబూబి, రామ్మూర్తి, సులోచన, శ్రీ కన్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవగ్రహ ప్రతిష్ట చక్ర ప్రతిష్టాపన మహోత్సవం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవతామూర్తులు నవగ్రహప్రతిష్ట, శ్రీచక్ర ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించడం జరిగింది. శ్రీ అభయాంజనేయ స్వామి, దేవతామూర్తుల యొక్క అభిషేకాలు హోమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతిష్టాపన, శిఖర కళశాల ప్రతిష్ట అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నవితరణలో పాల్గొనడం జరిగింది. కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మర్రి రంగారావు, వద్దిరాజు దేవేందర్ ,వద్దిరాజు వెంకన్న, తేరాల సమ్మయ్య, లంకెలపెల్లి నాగేశ్వరరావు, భక్తులు మంగళహారతులతో స్వామివారి సేవలో భాగస్వాములయ్యారు.

ఊరూరా భూపాల్ నాయక్ కరపత్రాలు పంపిణీ

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున టిక్కెట్ ఆశిస్తున్న వికాస్ పరివార్ అధినేత నునావత్ భూపాల్ నాయక్ భరోసా యాత్ర కరపత్రాలను యువకులు ఊరూరా పంపిణీ చేశారు. శనివారం మండలంలోని అబ్బాయిపాలెం, గాలివారి గూడెం, దారావత్ తండ, అమతండా, తదితర ప్రాంతాలలో ఆయన అభిమానులు విస్తృత ప్రచారం చేశారు. నియోజకవర్గంలోని 40ఏళ్లు పాలించిన పాలకులు యువకులకు విద్య ఉద్యోగ ఉపాధి కల్పనా లాంటి మౌలిక వసతులను కల్పించడంలో విఫలం చెందారని భూపాల్ నాయక్ కరపత్రంలో పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో ఉన్న యువత మరోసారి ఆలోచనలు చేయాలని పాలన వ్యవస్థ తీరును మార్చాలని యువత మార్పును కోరుకోవాలని నూతన రాజకీయాలకు పురుడు పోయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎడెల్లి వెంకన్న, బాబు, ఉపేందర్, అనిల్ తదితరులు ఉన్నారు.

శంకరన్నను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మానుకోట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టాలంటే శంకరన్నను మూడో సారి గెలిపించాలి. మహబూబాబాద్ నియోజకవర్గ అభివద్ధి పై పక్క ప్రణాళిక ,పూర్తి అవగాహనతో సిద్ధంగా ఉన్న ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను మూడో సారి గెలిపించి నియోజకవర్గం ను ప్రగతి బాటలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోతు వీరు నాయక్ అన్నారు. కేసముద్రం టౌన్‌లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు నియోజకవర్గంలో పరుగులు పెట్టాలంటే మూడో సారి ఎమ్మెల్యేగా బానోత్ శంకర్ నాయక్‌ను భారీ గెలిపించాలని కోరారు. కేసీఆర్ మెచ్చి, మూడో సారి టిక్కెట్ ఇవ్వడంతో కార్యకర్తలు, అభిమానులు శంకర్ నాయక్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు.

ఓటర్లు తమ ఓటు హక్కును నిర్ధారించుకోవాలి

నవతెలంగాణ-కురవి

ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమకు ఓటు హక్కు ఉన్నదా లేదా అన్నది నివేదికలో ప్రత్యక్షంగా పరిశీలించి నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. ప్రచార కార్యక్రమంలో చేపట్టిన ప్రత్యేక క్యాంపు పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించేందుకు కురవి మండల కేంద్రంలో నీ జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును సిబ్బందిని ఆడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరంలో ఓటర్లు దివ్యాంగుల ఓటర్లు మతుల ఓటర్లు 80 సంవత్సరములు దాటిన ఓటర్లపై దృష్టి పెట్టాలన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరితో ఓటు హక్కు ఉన్నదా లేదా ఓటర్ జాబితాలో పరిశీలించుకోవాలని తెలియజెప్పాలన్నారు.దరఖాస్తు ఫారంలో స్వీకరించడంతోనే ఈ యాప్‌లో నమోదు చేయడం నేర్చుకోవాలన్నారు. ఇంటింటికి సర్వే చేపట్టాలన్నారు. వారంలోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల ఓటర్లు మార్కింగ్ చేయాలని సరిచూసుకునేందుకు, నిర్ధారణ చేసుకునేందుకు దివ్యాంగుల పెన్షనర్ల నివేదిక పరిశీలించుకోవాలన్నారు. సంబంధిత పోలింగ్ కేంద్రంలో 18 సంవత్సరముల యువ ఓటర్లు 30 మంది ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని నమోదైన 15 ఓటర్ల నివేదికను పరిశీలించి మిగతా 15 ఓటర్ల నమోదు కూడా కృషి చేయాలన్నారు.ఓటు హక్కు నమోదు కాకుండా ఎవరూ ఉండరాదని పోలింగ్ కేంద్రం వారీగా ఇంటింటికి వెళ్లి పరిశీలించుకోవాలన్నారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ అనిల్, డిటి రఫీ, రెవెన్యూ సిబ్బంది, అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

గత ఎన్నికల్లో కేసీఆర్ హామీలు అమలు చేయలే..!

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నవతెలంగాణ-నరసింహులపేట

గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ హామీలు నేటికీ అమలు చేయలేదని, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పటి వరకు నెరవేర్చలేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేద ప్రజల పట్ల గృహలక్ష్మి, దళిత బంధు, కేసీఆర్ ప్రభుత్వానికి వివక్షత లేదని మండిపడ్డారు. పేదల కోసం కట్టిన ఇండ్లు కూలిపోతున్నాయని ఆయన ఆరోపించారు. తక్షణమే పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు.

నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రానా ప్రతాప్ తెలిపారు. ఏమైనా కేసులు ఉంటే వాటిని ఇరువైపులా సర్దుబాటు చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే కేసులను కొట్టివేయబడుతుందని తెలిపారు. యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, సంబంధించిన, వివాహబంధానికి సంబంధించిన కేసులు చిన్న చిన్న దొంగ తనం, ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవి ఈ నేషనల్ లోకదాలత్‌లో కాంప్రమైజ్ చేసుకుని పూర్తిగా కొట్టివేయబడతాయి. కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు. దీనికోసం ఫిర్యాదు దారుడు,నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని జ మహబూబాబాద్ కోర్టుకు హాజరుకావాలని ఈ అవకాశం ఈనెల తొమ్మిదవ తేదీ వరకు ఉంటుందని తెలిపారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణ్ అధ్యక్షురాలు శైలజ ఆధ్వర్యంలో క్లబ్ జోన్ పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి మురళీకృష్ణ దంపతుల కుమారుడు అప్పల శెట్టి రుశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు 12 వేల రూపాయల విలువగల స్కూల్ బ్యాగులను బిస్కెట్స్ చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా నాగవాణి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే ఆలోచనతో తమ కుమారుడి పుట్టినరోజుని విద్యార్థులతో జరుపుకోవడం విద్యార్థులకు ఏదో ఒక సాయాన్ని అందిస్తూ జరుపుకోవడం చాలా సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ వజినపల్లి శైలజ, సెక్రటరీ శ్రీదేవి రెడ్డి , ట్రెజరర్ రజనీ, క్లబ్ సభ్యులు పద్మావతి, జ్యోతి, విజయ , వీరన్న ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

డోర్నకల్ టికెట్ రేసులో ప్రభాస్ నాయక్

నవతెలంగాణ-నర్సింహులపేట

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యాయి. ఇక బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ అందరికంటే ముందుగా 115 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసి ముందంజలో ఉండగా, బిజెపి, కాంగ్రెస్ అగ్ర నేతలు కూడా ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు ప్రారంభించాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కీలకమైన డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపి టికెట్టు ఎవరికి దక్కుతుందోననే చర్చ జరుగుతుంది. ఈ నియోజకవర్గం నుంచి రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బానోత్ ప్రభాస్ నాయక్ ఆయన పార్టీలో చేరినప్పటి నుంచి డోర్నకల్ లో బిజెపి దూకుడు పెంచిందని చెప్పవచ్చు. మాల్లో చురుక్కునే చురుగ్గా పాల్గొనే నాయకుడికే ప్రభాస్ నాయక్ టికెట్ కన్ఫామ్ అంటూ నియోజకవర్గంలో వ్యాప్తంగా చర్చ వినిపిస్తుంది.

ప్రశ్నించే గొంతు, యూత్ ఫాలోయింగ్ ఉన్న నేత ప్రభాస్ నాయక్

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో బిజెపిలో సమర్థవంతమైన యువ నాయకుడిగా ప్రభాస్ నాయక్ తనకంటూ గుర్తింపు పొందాడు. ప్రశ్నించే యువ గొంతుకగా, యూత్ ఫాలోయింగ్ ఉన్న నేతగా, బిజెపి పార్టీ క్యాడర్‌ను కాపాడుకునే నేతగా కార్యకర్తలలో గుర్తింపు పొందాడు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ను ఎదుర్కొనే సత్తా కలిగిన నాయకుడిగా, సుమారు 35 సంవత్సరాల రాజకీయ అనుభవము కలిగిన నాయకుడితో పోటీపడే నాయకుడిగా పేరు సంపాదించడం నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా చర్చ నడుస్తుంది.డోర్నకల్ టికెట్ బానోత్ ప్రభాస్ నాయక్ కే టికెట్ దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం నిరసన దీక్ష

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మెగా డీఎస్సీ కోసం నిరసన దీక్ష చేపట్టారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బలుమురి పిలుపు మేరకు ఎన్ఎస్‌యూఐ మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు సముద్రల మహేష్ అధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో మేగా డీఎస్సీ కోసం నిరసన దీక్షలు 25 వేలతో మెగా డీఎస్సీ నీ తక్షణమే ప్రకటించాలి. మెగా డీ ఎస్సీలో ప్రమోషన్ల ఖాళీలను చూపించాలి. ఆర్ట్స్, క్రాఫ్ట్ ఖాళీలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీక్షకు మద్దతుగా కేసముద్రం మండల నాయకులు పిసిసి సభ్యులు దస్రు నాయక్, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడు అల్లం గణేష్,పట్టణ అధ్యక్షుడు రావుల మురళి, ఎస్టీ సెల్ అధ్యక్షులు బోడ విక్కి, కాను కులా రాంబాబు, ఎన్నమాల మహేందర్, సీనియర్ నాయకులు బలా,గోపాల్ శ్రీనివాస్ రెడ్డి, బలునా యక్, గండి శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ నాయకులు పట్లా చందు, బానోత్ తరుణ్ నాయక్, చింటూ, గణేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ అన్నారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలం నుండి నాయకులు ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టి, భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రంగు మురళీ, మండల పట్టణ కాం గ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, నాయకులు దాసరి శ్రీనివాస్, తోటకూర శ్రీనివాస్ యాదవ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమ్మయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనపురం వినోద్ గౌడ్, కర్ణాకర్, ముత్యాల పూర్ణచందర్, చెరుకు సత్యం, ఆవుల మహేష్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలి

డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్లో అధికారులు లిఈ నెల 9వ తేదీలి న జిల్లా కోర్టులో జరిగే లోక్ అదాలతో మరెన్నో కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని డి.ఎస్.పి తీర్థాల సత్యనారాయణ అధికారులకు సూచించారు. శనివారం మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో డిఎస్పి లోక్‌అదాలలో పరిష్కరించాల్సిన కేసులు పెండింగ్లో ఉన్న కేసులపై అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ విచారణలో ఉన్న ఎన్‌బిడబ్ల్యు అలాగే పెండింగ్లో ఉన్న ఎన్‌బిడబ్ల్యు కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. కోర్టులో విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన ఎవిడెన్స్ సమర్పించి నిందితులకు శిక్షలు పడే విధంగా చూడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించి కోర్టులో చెల్లించే విధంగా ప్రత్యేక తీసుకోవాలన్నారు. కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో సమర్పించి నిందితులకు శిక్షలు పడేలా చూడాలన్నారు. అరెస్టు వారెంట్లను జారీ చేయడంతో పాటు వెంటనే ఆన్లైన్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ టౌన్ సిఐ సతీష్ రూరల్ సీఐ రమేష్ డోర్నకల్ సీఐ ఉపేందర్ రావుబయ్యారం సిఐ భాస్కరరావు కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దష్టి సారించాలి : ఏడిఏ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని మరిపెడ వ్యవసాయ సహాయ సంచాలకులు శోభన్ బాబు అన్నారు మండలంలోని వెంకటాపురం గ్రామంలో వ్యవసాయ వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ తో కలిసి గ్రామంలోని ఆయిల్ ఫామ్ పత్తి మరియు వరి పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా శోభన్ బాబు పంట గురించి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట ఒకసారి వేసుకుంటే నాలుగో సంవత్సరం నుండి 25 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం వస్తుందని తక్కువ పెట్టుబడి దీర్ఘకాలిక మన్నిక గుణం ఉంటుంది క్రీడ పీడల బెడద చాలా తక్కువగా ఉంటుందని ప్రకతి వైపరీత్యాలతో సంబంధం లేకుండా పంట దిగుబడిపై ఎలాంటి ప్రభావం చూపదని అదేవిధంగా రైతుకు నెల నెల స్థిరమైన ఆదాయం ఇవ్వడంతో ఒక రకమైన భరోసా కల్పించడం జరుగుతుందని. ఈ పంట ఒక సంవత్సరంలో 12 నెలలలో 7, 8 నెలలు సీజనుగా నాలుగు నెలలు ఆక్సిజన్‌గా ఉండడం ద్వారా రైతులకు సుమారు సంవత్సరంలో 7,8 నెలల పాటు స్థిరమైన ఆదాయాన్ని నాలుగో సంవత్సరం అనంతరం ద్వారా ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఈ పంటకు చట్టబద్ధత కల్పించడమే కాకుండా ప్రభుత్వమే పంట నెల నెల ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని ప్రభుత్వమే ఈ పంటపై భారీగా సబ్సిడీ విచ్చించి రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు.

మొక్క పూర్తి ధర 193 రూపాయలు అయితే ఇందులో 173 రూపాయల సబ్సిడీ ఇచ్చి కేవలం 20 రూపాయలకే ఒక మొక్కను రైతులకు సరఫరా చేస్తుందని అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సన్న చిన్న కారు రైతులకు 90% ఎస్సీ ఎస్టీ రైతులకు 100% జిఎస్టి చెల్లించి ఐదు ఎకరాల పైబడిన పెద్ద రైతుకు 80 శాతం సబ్సిడీ ఇచ్చి పంట సాగు చేసేలా ప్రభుత్వం ప్రోత్సాహకాలిస్తుందని పంట నిర్వాణ ఖర్చు రూపాయలు 2100 అదేవిధంగా అంతర పంటలకు ఎకరానికి ఒక సంవత్సరంలో ప్రభుత్వం ద్వారా 4200 అందించడంతోపాటు ఇలా నాలుగు సంవత్సరాల గాను ఎకరానికి 16,800 రూపాయలు ప్రోత్సహకంగా ఇస్తుంది అని అన్నారు. రైతులు ఆయిల్ ఫాం పంటను సాగు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవితేజ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షుడు కుమార్‌యాదవ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

తమను రెగ్యులర్ చేయాలని నిరువధిక సమ్మె చేపట్టిన సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (జాతీయ మానవ హక్కుల మండలి) మండల అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్ డిమాండ్ చేశారు.ఎన్‌హెచ్ఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షులు ఐలినేని శ్రీనివాసరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నోటిఫికేషన్ నెం.02/2023ను క్యాన్సిల్ చేసి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఎంపీహెచ్ (ఫిమేల్)ల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, 11వ పిఆర్‌సి. ప్రకారం కనీస వేతనం (బేసిక్) రూ.31,040/-లతో బాటు డిఏ, హెచ్ఆర్ఏ. ఇతర అలవెన్సులు ఇవ్వాలని, పెండింగ్ ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.వ్యాక్సిన్ అలవెన్స్ రూ.500 తో పాటు, యూనిఫాం అలవెన్స్ రూ.2,500 ఇవ్వాలని, 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నటీ లీవులు, మెడికల్ లీవులు ఇవ్వాలి. నైట్ డ్యూటీలు, ఓపి. డ్యూటీలు రద్దు చేసి బదిలీకి అవకాశం కల్పించాలని, విధి నిర్వహణలో చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా ఇవ్వడం తో పాటు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, .ఫీల్డ్ డ్యూటీ చేస్తున్నందున ఎఫ్‌టిఏ. సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా ఉపాధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్, మండల ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, సభ్యుడు చొప్పరి రాజయ్యలు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందు నాయక్ మాత వియోగం చెందడంతో శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి చేరుకున్న జడ్పీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ పార్టీ,నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి,రెడ్కో ఛైర్మెన్ సతీష్ రెడ్డి,మాజీ ఎంపీ సీతారాం నాయక్ లతో కలిసి మతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, గోవింద నాయక్, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ములుగు ,వెంకటాపూర్, మంగ పేట,కొత్తగూడ , బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, కుడుముల లక్ష్మీనారాయణ, వేణు, పోరిక విజయరాం నాయక్, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి,ప్రదీప్ రావ్ ,మల్లూరు ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ముకుందం,మల్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోవింద్ నాయక్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణ కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరీక గోవింద్ నాయక్ మాతమూర్తి శుక్రవారం మతిచెందగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్ లు శనివారం వారి పార్థివ దేహానికి నివాళుర్పించారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి కావేరి వరప్రసాద్ కు నేతకాని మహార్ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు దుర్గం లక్ష్మీ నారాయణ శనివారం (5000) ఐదు వేల రూపాయల నగదును ఆర్థిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన వరప్రసాద్ నీట్ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించి జగిత్యాల మెడికల్ కళాశాలలో సీట్ పొందటం అభినందనీయమన్నారు. ఆర్థిక ఇబ్బందులు వరప్రసాద్ చదువుకు అడ్డంకిగా మారాయని తమ సంఘం ద్వారా తెలుసుకుని తన వంతు సాయంగా ఐదు వేల రూపాయలు అందించినట్లు లక్ష్మీ నారాయణ తెలిపారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి వరప్రసాద్ కు సాయమందించాలని కోరారు. దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుల్లో చక్కగా రాణించి డాక్టర్ గా వద్ధిలోకి రావాలని వరప్రసాద్ కు లక్ష్మీ నారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహార్ హక్కుల పరిరక్షణ సంఘం మండల శాఖ అధ్యక్షుడు జాడి సాంబశివరావు, జిల్లా నాయకులు బసారి హరికష్ణ, బసరి నాగార్జున, మండల కోశాధికారి దిగొండ శ్రీను, సంఘం నాయకులు గోమాసు నరసింహారావు, దుర్గం బిక్షపతి, దిగొండ చిరంజీవి, దుర్గం శ్రీను, గోమాస్ నరసింహారావు, దుర్గం నరసింహారావు, గోమాసు మాణిక్యం, జాడి లక్ష్మయ్య దుర్గం కంటమ్మ మరియు నేతకాని కులస్తులు పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను సమ్మె విరమించాలని కోరిన డిఏంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

18 రోజులుగా సమ్మెలో సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల ను గాంధీ పార్క్ సెంటర్లో సమ్మె కొనసాగిస్తున్న శిబిరానికి ములుగు డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య శనివారం హాజరై సమ్మెను విరమించాలని కోరారు.అందుకు ఏఎన్ఎంలు ఒప్పుకోలేదు, సమ్మె ను కొనసాగిస్తామని అన్నారు. ఈ సమ్మెలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పాయం సరోజన, కోడి సుజాత లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 18 రోజులుగా మేమందరం విధులు బహిష్కరించి సమ్మె చేస్తా ఉన్న ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి మా డిమాండ్లతో కూడిన సమ్మె పత్రాన్ని అందించారు. అందులో ఉన్న సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను యధావిధిగా కొనసాగిస్తామని అన్నారు, రెగ్యులరేషన్ అనేది ప్రధాన సమస్య ,అది పరిష్కరించాలి, అలాగే హెల్త్ కార్డులు, మిగతా సమస్యలన్నీ కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జేరిపోతుల పైడిబాబు, ఆయన సరోజనం కోడి సుజాత, సిలువేరు వజ్ర, రుద్రోజు సులోచన, ఆదిలక్ష్మి, వెంకటమ్మ ,వెంకటలక్ష్మి, వీరలక్ష్మీ,రజిత, ఆదిలక్ష్మి, శోభారాణి ,ధనలక్ష్మి పావని, సమ్మక్క, భాగ్యమ్మ పుష్పలత, చంద్రకళ, గంగ ,ఎల్లారీశ్వరి, పుణ్యవతి, తదితరులు, పాల్గొన్నారు.



18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

శనివారం మరియు సెప్టెంబర్3 ఆదివారం ఈ రెండు రోజుల పాటు మహాదేవపూర్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాల వద్ద/హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో ఓటుహక్కు నమోదు కోసం ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని,అక్టోబర్ 1,2023 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కు కోసం ధరకాస్తు చేసుకోవచ్చని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.కావున ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు యువకులు సద్వినియోగం చేసుకోగలరు.

బిజెపి పార్టీలో చేరికలు

నవతెలంగాణ-మహాముత్తారం

మహా ముత్తారం మండలంలోని నిమ్మగూడెం, యత్నారం, కనుకునూర్, రెడ్డిపల్లి, గాజరాంపల్లి, బోర్ల గూడెం తదితర గ్రామాలనుండి యువకులు మహిళలు, భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి భారతీయ జనతా పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో జరుగుతున్నటువంటి అరాచకమైన పరిపాలన అంతమొందించడం కోసం మార్పు కోరుకొని అభివద్ధికి ముందు దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిలుమరి సంపత్, మండల ఇన్చార్జి దుర్గం తిరుపతి, మల్లిక్ పటేల్, యువ మోర్చా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్, గిరిజన మోర్చా అధ్యక్షుడు అంజిబాబు, మహిళా మోర్చా అధ్యక్షురాలు పులుస కవిత, అజ్మీరా నవీన్ నాయక్, ఆలం సందీప్, జాడి రమేష్ , ఠాకూర్ హర్ష, యువరాజు గ్రామ కమిటీ అధ్యక్షులు బొచ్చు రవి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి దిక్సూచి వైఎస్ఆర్

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్ రావు

అభివద్ధికి దిక్చుచి దివంగత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.వైఎస్ఆర్ 14వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఎమ్మెల్యే మాట్లాడారు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వేదికపైనే ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం చేసిన రైతు బాంధవుడని,ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పేద విద్యార్థులను ఉన్నత విద్య చదివించిన విద్యా దాతని,. ఆరోగ్య శ్రీ పథకంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణ దాతని,ప్రకతి వైపరిత్యాలతో నష్టపోయిన రైతులకు ధీమా కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని పండగలా మార్చిన రైతు బాంధవుడని, జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన మహా నేత స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డిని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.

కాళేశ్వరం లో జనసేన అధినేత జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



.శనివారం జనసేన పార్టీ ఆద్యక్షులు పవన్ కళ్యాణ్ గారి జన్మదినము సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అతి పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానా గర్భగుడిలో పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని గోత్రనామాలతో అభిషేకము చ్ఛేయించి పూజలు నిర్వహించడం జరిగింది మంథని నియోజకవర్గం ఇన్చార్జి మాయ రమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఏదైతే ఆశ సిద్ధాంతాలతో ముందుకెళ్తున్నాడో అదే ఆయన స్ఫూర్తితో ఆయన సిద్ధాంతాలని ప్రజల్లోకి తీసుకువెళ్లి సమాజంలో మార్పు వచ్చేలా కషి చేస్తాం పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను అతి తక్కువ సమయంలోనే నెరవేర్చాలని కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని వేడుకోవడం జరిగింది. తదనంతరం మహాదేవపూర్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. మహాదేవపూర్ మండల అధ్యక్షులు కాల్వ రాజశేఖర్ మాట్లాడుతూ మహానీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు ఓటు అనే ఆయుధాన్ని కల్పించి బానిసత్వని అంతం చేయాలి అని అన్నారు. మరొక మహాయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆనాడు ఆనాటి ఆ కాలంలోనే దేశ రక్షణ కోసం దేశంలో ఉన్న ప్రజలను కాపాడడం కోసం ఆజాద్ హిందూపౌస్ అనే ఒక సంస్థను స్థాపించాడు ఆ కాలంలో దేశం బయట ఉన్న వాళ్ళ పైనే అంత శ్రద్ధ పెడితే మరి దేశం లోపల ఉన్న అవినీతి రాజకీయ నాయకులను అంతం చేయడానికి పెట్టిన పార్టీ నే మన జనసేన పార్టీ అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు పోలోజ్ ఆవీనస్, జనరల్ సెక్రెటరీ శేషోజ్వాల రాజేష్, రామ్ శెట్టి రాకేష్, నారా రవికాంత్, బుర్రి రాకేష్, చిర్ర రాకేష్, షేక్ దిన్ కలుగూరి విజయ్, కడార్ల రాజేష్, భూపాలపల్లి జిల్లా నాయకులు బీరెల్లి సుమన్, పైడిమల్లి రాజు, కాటారం మండల నాయకులు జనగాం పవన్, చిలుముల శివ ప్రసాద్ మహా ముత్తారం మండల నాయకులు విజ్జగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి దిక్సూచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

అభివద్ధికి దిక్సూచి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవి చందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపు మేరకు స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,జిల్లా అధికార ప్రతినిధి సర్పంచ్ ఎండీ అహ్మద్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్,బీసీ సెల్ మండల అధ్యక్షులు పౌడాల ఓం ప్రకాష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనెటి శ్యామ్,ములుగు పట్టణ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎల్లావుల అశోక్, మండల ఉపాధ్యక్షులు అర్శమ్ రఘు,మైనార్టీ నాయకులు మౌలానా,జాఫర్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు గుండ బోయిన రమేష్,సహకార సంఘం డైరెక్టర్ బోయినీ రాజు,సాంబయ్య,ఓరుగంటి అనీల్,బోడ రఘు,రమేష్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ వర్ధంతి వేడుకలు

నివాళులర్పించిన వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైఎస్ఆర్ టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కడప జిల్లా ఇడుపులపాయలోని వైస్సార్ ఘాట్లో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా అప్పం కిషన్ మాట్లాడుతూ... రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నాయని వైయస్సార్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో భూపాలపల్లి నియోజకవర్గానికి అనేక సంక్షేమ నిధులు విడుదల చేసి భూపాలపల్లి అభివద్ధికి ఎంతో తోడ్పాటుపడ్డారని అభివద్ధి ఇప్పుడు జిల్లా రూపంలో కనిపిస్తుందని రాబోయే రోజుల్లో రాజన్న పాలన తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కషి చేయాలని అన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సీనిహీరో, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడు జేరుపోతుల సనత్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని అమత వర్షిణి, అక్షర స్వచ్ఛంద ఆశ్రమం లో వద్దులకు అన్నదానం పండ్ల పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా జేరుపోతుల సనత్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజారాజకీయ జీవితం లో ముందుకు కొనసాగి పేద ప్రజల కోసం పనిచేయాలని ఆకాంక్షిచారు..అదే విధంగా తెలంగాణ లోని జనసేన పార్టీ అందరించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో పవన్.. వంశీ పైడిమల్ల రాజు. సోమిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కర్కపల్లి గ్రామంలో వైయస్సార్ టీపి మండల అధ్యక్షుడు సోక్కం సదయ్య ఆధ్వర్యంలో దివంగిత వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గ్రామంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదల పక్షపాతిగా ఆరోగ్యశ్రీ ఇందిర ఇండ్లు తదితర అభివద్ధి కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు అందించాడన్నారు. 14 సంవత్సరాలు గడిచినా ఇంకా రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజల గుండెల్లోనే ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో షర్మిల ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సురేందర్ రెడ్డి. నరేందర్. శ్రీనివాస్. ప్రకాష్. మల్లయ్య. ప్రశాంత్. మధు. కిరణ్, పాల్గొన్నారు.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్

జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం ఇన్చార్జి మాయ రమేష్ గారి ఆదేశాల మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి జన్మదినం పురస్కరించుకొని జనసేన పార్టీ మహదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి రాజేష్ గారి అద్వర్యం లో .శనివారం మహాదేవపూర్ మండల గవర్నమెంట్ హాస్పిటల్ లో అరటి పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహాదేపూర్ మండల నాయకులు , జనసైనికులు , పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారి అభిమానులు పాల్గొనడం జరిగింది.

టీచర్ పోస్టుల భర్తీలో దోబూచులాట..

ఖాళీలు అధికం - చూపించేది స్వల్పం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఖాళీల భర్తీలో దోబూచులాడుతున్నట్లు కనిపిస్తుంది. ప్రభుత్వ లెక్కలు ఓ రకంగా వుంటే క్షేత్రస్థాయిలో ఆయా జిల్లాల్లో ఉపాధ్యా యుల ఖాళీలు అధికంగా వున్నాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఖాళీల భర్తీ నో టిఫికేషన్‌లో మాత్రం వాస్తవంగా ఖాళీగా వున్న అన్ని పోస్టులను భర్తీ చేసే అవకాశం కనిపించడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరిశీలిస్తే హన్మకొండ జిల్లాలోనే 328 పోస్టులు నేటికీ ఖాళీగా వున్నాయి. భూపాలపల్లి జిల్లాలో 409 పోస్టులు ఖాళీగా వున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో 595 పోస్టులు ఖాళీగా వున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లీకుల ప్రకారం పరిశీలిస్తే ఈ జిల్లాల్లో ఖాళీలను స్వల్పంగా చూపించినట్లు అర్ధమవుతుంది. దీంతో పట్టభద్రుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతుంది. ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఎన్ని పోస్టులు భర్తీ చేస్తారనే విషయంలో స్పష్టత రావాల్సి వుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు జిల్లాల్లో ఉపాధ్యాయుల పోస్టులు కేవలం 542 మాత్రమే ఖాళీగావున్నట్లు విద్యాశాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఉపాధ్యాయుల పోస్టులు పెద్ద సంఖ్యలో ఖాళీగా వున్నాయి.

హన్మకొండ జిల్లాలోనే 328 పోస్టులు ఖాళీగా వుండడం గమనార్హం. హన్మకొండ జిల్లాలో స్థానిక సంస్థలకు సంబంధించి 2,236 పోస్టులు మంజూరు కాగా, ఇందులో 1,998 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 248 ఖాళీలున్నాయి. పిజి హెచ్ పోస్టులు 42, పిఎస్ హెచ్ పోస్టులు 41, స్కూల్ అసిస్టెంట్ బయాలజీ 8, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష 12, స్కూల్ అసిస్టెంట్ సోషల్ 33, ఎస్జీటీ 67 పోస్టులు ఖాళీగా వున్నాయి.

హన్మకొండ జిల్లాలో ప్రభుత్వ స్కూళ్లకు సంబంధించి 447 పోస్టులు మంజూరైన పోస్టులు కాగా, 367 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 80 పోస్టులు ఖాళీగా వున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,804 పోస్టులు మంజూరు కాగా, 1,395 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. 409 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఎస్జీటి పోస్టులు 149, పిఎస్‌హెచ్ పోస్టులు 46, ఎస్ఎ సోషల్ 37 పోస్టులు ఖాళీగా వున్నాయి. క్షేత్రస్థాయిలో అధికారుల నుండి నివేదికలను పరిశీలిస్తే ఉపాధ్యాయుల పోస్టులు భారీ సంఖ్యలో ఖాళీగా వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌లో తక్కువ పోస్టులను చూపిస్తుందని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఉపాధ్యాయ సంఘాలు సైతం అన్ని పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తుండడం గమనార్హం.

పదోన్నతులపై స్పష్టత కరువు..

ఉపాధ్యాయుల నియామకాల కంటే ముందు పదోన్నతులను ఇవ్వాల్సి వుంది. చాలా ఏండ్లుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ల క్ష్యం చేసింది. దీంతో ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. రాష్ట్ర విద్యా శాఖాధికారులు పదోన్నతుల విషయంలో స్పష్టత నివ్వాల్సి వుంది. ఏయే సబ్జెక్టులకు సంబంధించి ఎన్ని పోస్టులను ఖాళీగా చూపిస్తున్నారో తేలాల్సి వుంది. పదోన్నతుల ద్వారా భర్తీ చేశాక, నియామకాల్లో ఎన్ని పోస్టులను నోటిఫై చేయాలనేది తేలే అవకా శముంది. ఈ విషయంలో ఎలాంటి స్పష్టతనివ్వకపోవడంతో ఉపాధ్యాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాలు మినహాయించి మిగతా జిల్లాల్లోనే పోస్టులు అధికంగా ఖాళీగా వుండే అవకాశముంది. పదోన్నతుల కోసం ఉపాధ్యాయులు ఒకవైపు, ఉపాధ్యాయుల పో స్టుల భర్తీకోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులు మరోవైపు ప్రభుత్వంఇచ్చే మార్గదర్శ క సూత్రాల కోసం ఎదురుచూస్తున్నాయి.

ఏదేమైనా పదోన్నతులు, టీచర్ల బదిలీలు సవ్యంగా, సక్రమంగా జరుగుతాయో,లేదోనన్న అనుమానాలున్నాయి. గతంలో బది లీలు, పదోన్నతులు చేసే క్రమంలో ప్రతి సారి కోర్టునాశ్రయిస్తుండడంతో ఈ ప్రక్రియ అర్ధాంతరంగానే నిలిచిపోతున్న దుస్థితివుంది. ఈసారైనా పదోన్నతులు, బదిలీలు సక్రమంగా జరిగితే బాగుంటుందని ఉపాధ్యాయ వర్గాలు యోచిస్తున్నాయి.

యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - రాయపర్తి

ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న లైసెన్స్ మేళాను శనివారం ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను చేయడం సంతోషంగా ఉందన్నారు. వాహనాన్ని నడిపే ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలనేదే తమ యొక్క ధ్యేయం అన్నారు. ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగితే వారికి ఇన్సూరెన్స్ రావడానికి డ్రైవింగ్ లైసెన్స్ కీలకం అన్నారు. అందుకనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు.

గ్రామాల్లో కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలి...

మండలంలోని బురహన్ పల్లి, కొలనుపల్లి గ్రామాల్లో ఉష దయాకర్ రావు, ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు పర్యటించి కార్యకర్తలతో మాట్లాడారు. గ్రామాల్లో జరిగిన అభివద్ధి పనులను ప్రజల దష్టికి తీసుకు వెళ్లే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి కార్యకర్తను గతంలో లాగానే అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కార్యకర్తలు ప్రచారానికి సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, పెర్కవేడు సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు, ఎంపీటీసీ ఐత రాంచందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాజు నాయక్, ప్రోగ్రాం ఇంఛార్జీలు ఎండి అష్రాఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓటును అమ్ముకోకు బానిసగా మారబోకు కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ - శాయంపేట

ఓటును అమ్ముకోకు బానిసగా మారబోకు కరపత్రంను బిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ తయారు చేయగా, శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ దేవేందర్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై దేవేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలకు అవగాహన కల్పించడం మంచి పరిణామం అని, ఓటును అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు విలువను అందరు తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఉన్న రాజకీయ పార్టీలు కరెన్సీ నోటు, మద్యం బాటిళ్లతో ఆశ చూపి, ఓటును దండుకొని ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలు రాజకీయ నాయకుల దగ్గర బానిసలుగా మారిపోతున్నారని, ఈ సమాజంలో ప్రతి పౌరుడు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ఓటు అనే ఆయుధం ద్వారా సమర్ధవంతమైన ప్రజలకు మేలు చేసే వ్యక్తిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉంటుందని.

ఇదే ఓటు హక్కు ద్వారా సమాజానికి కీడు చేసే వ్యక్తులను గద్దె దింపవచ్చని అన్నారు. ఓటు హక్కు ఉన్న పవర్ అలాంటిదని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కు కల్పించబడిందని, ఈ ఓటు హక్కును ఎవ్వరు కూడా మద్యం బాటిళ్లకు, కరెన్సీ నోటుకు అమ్ముకోవద్దని, ఈ వ్యవస్థ మారాలంటే మెజారిటీ వర్గం ప్రజలు అధికారంలోకి రావాలంటే కచ్చితంగా ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కరపత్రం ద్వారా సమాజంలో జరిగే మార్పుకు మా వంతుగా కృషి చేస్తున్నామని త్వరలో ఓటు అనే గీతం మీ ముందుకు వస్తుందని, ఓటు విలువను తెలియజేయుటకు ప్రతి గడపగడపకు ఈ కరపత్రం చేరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు అరకిల్ల దేవయ్య, ముక్కెర నితిన్ పాల్గొన్నారు.

ఘనంగా జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

జనసేన అధినేత,ప్రముఖ సినీ నటుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అభిమానులు, జనసేన కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం వర్దన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు, జనసేన నాయకులు ఐత ప్రవీణ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అభిమానులు బాణాసంచా పేల్చి,మిఠాయిలు పంచి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతం అవుతుందని, అదేవిదంగా వర్దన్నపేట నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు కలిసి కట్టుగా ముందుకుసాగి పార్టీ బలోపేతానికి కషి చేయాలని కోరారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వర్దన్నపేట నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి బరిలో నిలవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు కృష్ణ, కొండేటి శ్రీకాంత్, జలగం మహేష్, రోహిత్, గుండె రాజు, అంజి, సతీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గత 60 యేండ్ల కాంగ్రెస్ పాలనలో కన్నీళ్లే మిగిలాయి

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-సంగెం

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మిగిలింది కన్నీళ్లేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.శనివారం నియోజకవర్గంలోని మండలంలోని ఎల్గూర్ రంగంపేట,సంగెం గ్రామాలలో పర్యటించారు.ఈ సందర్భంగా ఎల్గూర్ రంగంపేట గ్రామంలో రూ.40లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం,గ్రామపంచాయతీ భవనాలకు శంఖుస్థాపన,రూ.82లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, పల్లెప్రకతి వనం,స్మశానవాటిక లను ప్రారంభించారు.అదేవిధంగా అకాల వర్షాలకు పంట నష్టపోయిన సంగెం, కుంటపల్లి,గాంధీనగర్,కొత్తగూడెం, ఎల్గూర్ రంగంపేట, ఎల్గూర్ స్టేషన్,బిక్కోజీనాయక్ తండా గ్రామాలలోని 1200 మంది రైతులకు గాను 1కోటి 29లక్షల 19వేల రూపాయల విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలకు కన్నీరే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.సిఎం.కేసీఆర్ ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుపడటమే కాకుండా ప్రభుత్వంపై విషప్రచారాల చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు.అన్ని వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను అమలవుతున్నాయన్నారు.తొమ్మిదేళ్ల పాలనలో పేదలకు మేలు చేసే ఎన్నో పథకాలను అమలు చేస్తూ ఆదర్శంతమైన పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు గుండేటి బాబు,పోతుల ప్రభాకర్,జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ కందగట్ల కళావతి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,రైతుబంధు మండల కమిటీ కన్వీనర్ కందకట్ల నరహరి,సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,తహసిల్దార్ రాజ్ కుమార్,ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఏఓ యాకయ్య, ఎంపీటీసీలు మల్లయ్య, పద్మ, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

అన్నారం షరీఫ్ దర్గాలో తలకాయల కాడ లొల్లి

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నవతెలంగాణ - పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ దర్గాలో శుక్రవారం కందూరు తలకాయల విక్రయాల వద్ద ఇరు గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులకు శుక్రవారం లొల్లి తయారైంది. ఈ సంఘటన లో ఇరు వర్గాల వారికి గాయాలు కాగా, పెద్ద తండాకు చెందిన సంతోష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలైనాయి. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం కావడంతో అన్నారం షరీఫ్ దర్గా వద్దకు యాట తలకాయల కోసం కల్లెడకు చెందిన కొందరు వ్యక్తులు వాటిని కొనేందుకు వెళ్లారు. అలాగే పెద్దతండకు చెందిన సంతోష్ అనే వ్యక్తి సైతం తలకాయ కొనేందుకు అక్కడికి వెళ్ళాడు. ఈ క్రమంలో కందూరు చేసేవాళ్లు దేవునికి మొక్కు అప్పజెప్పేందుకు అక్కడికి తలకాయను తెచ్చారు. కాగా సదరు వ్యక్తులు ఆ తలకాయ కోసం పోటీపడి ఒకరిని ఒకరు గల్లా పట్టుకుని గొడవకు దిగారు.

ఈ క్రమంలో కల్లెడకు చెందిన ఓ వ్యక్తి అక్కడే ఉన్న కత్తి పట్టుకుని సంతోష్ పైకి వెళ్ళాడు. అక్కడే ఉన్న మరో వ్యక్తి కత్తిని ఆపీ అతనినీ పట్టుకునే ప్రయత్నం చేయగా ఆ కత్తి అతని చేయికి దిగింది. దీంతో కోపానికి గురైన కల్లెడకు చెందిన వ్యక్తులు సంతోష్ పై దాడికి దిగి తీవ్రంగా కొట్టారు. అతనికి తీవ్ర గాయాలు కావడంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. బాగా ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వీరభద్ర రావును వివరణ కోరగా విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జర్నలిస్టులకు ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరం

డాక్టర్ శ్రీనివాస్ వర్మ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నిత్యం సమాజంలో జరుగుతున్న మంచి చెడులను ప్రభుత్వానికి, ప్రజలకు చేరవేస్తున్నప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు వారి కుటుంబాలకు ఎంతో కొంత సేవ చేయాలనే సదుద్దేశంతో వర్మ చెస్ట్ హాస్పి టల్లో ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరాన్ని వరంగల్ గవర్నమెంట్ ఐటీఐ ఎదురుగా, ములుగు రోడ్డులో గల వర్మ చెస్ట్ హాస్పిటల్లో ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డా. శ్రీనివాస్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా డా.శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం లేచినప్పటి నుండి రాత్రి వరకు అనినిత్యం వార్తలను సేకరించి, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు చెరవేస్తున్న మీడియా ప్రతినిధులకు వారి కుటుంబాలకు నా వంతుగా సేవ చేయాలనే సదుద్దేశంతో ఈ ఉచిత ఊపిరితిత్తుల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డా.శ్రీనివాస్ వర్మ అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి,మధ్యాహ్నం 2 గంటల వరకు ఆస్తమా, సిఓపిడి,క్షయవ్యాధి బ్రాంకైటి స్,దగ్గు, ఊపిరితిత్తుల్లో నీళ్ళు/ చీము చేరడం ఛాతీ లో గాలి చేరడం, (న్యూమోతోరాక్సు) ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్,న్యుమోనియాఆయాసం,పిల్లికూతలు, ఛాతీనొప్పి,తదితర వ్యాధులు ఉన్నవారికి ఉచితంగా చూస్తామని, ఉచితంగా మందులు కూడా ఏర్పాటు చేస్తామని, అలాగే కంప్యూటర్ ద్వారా ఊపిరి తిత్తుల సామర్థ్య పరీక్షలు కూడా ఉచితంగా చేస్తామని డా.శ్రీనివాస్ వర్మ అన్నారు.ఈ అవకాశాన్ని వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో పనిచేస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మిత్రులు వారి కుటుంబ సభ్యులు వినియోగించు కోవాలని ఆయన అన్నారు. పూర్తి వివరాలు హాస్పిటల్‌లో గలమాఫోన్ 9849981847/ 9700686060 నంబర్లను సంప్రదించగలరని డా. శ్రీనివాస్ వర్మ అన్నారు.

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసిన బేడ బుడగ జంగం నాయకులు

నవతెలంగాణ-సంగెం

మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హనుమకొండలోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చంతో సన్మానించారు. అనంతరం మొండ్రాయి గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం సభ్యులందరూ ఎమ్మెల్యేకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని,మళ్లీ మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి మేము పూర్తిగా కృషి చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలిచి మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మమ్మల్ని అన్ని విధాల ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి సురేష్, స్వామి, ఎల్లస్వామి, సమ్మయ్య, రాములు, విజయ్ కుమార్, చిన్న రాములు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.